


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 24-12-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 91 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సీమ రుణం తీర్చుకున్నా

- కృష్ణ, గోదావరి జలాలతో ఏపీని సస్యశ్యామలం చేస్తాం
- బ్రహ్మంసాగర్ నీటి తరలింపుతో తెలుగుగంగా ఆయకట్టు స్థిరీకరణ
- పలు నీటి పారుదల ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఉక్కు నిర్మాణం పూర్తి చేస్తాం - సీఎం వైఎస్ జగన్



వైఎస్సార్ కడప: వెనుకబడిన రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో ముందడుగు వేశారు. సోమవారం వైఎస్సార్ కడప జిల్లాలో పర్యటించిన సీఎం పలు నీటిపారుదుల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

కుందూ నదిపై మూడు ప్రాజెక్టులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా దువ్వూరు మండలం నేలటూరు వద్ద సీఎం వైఎస్ జగన్ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నేలటూరు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం తలపెట్టినట్టు తెలిపారు.

దువ్వూరు నుంచి బ్రహ్మంసాగర్ నీటి తరలింపుతో తెలుగుగంగా ఆయకట్టు స్థిరీకరణ చేస్తామని అన్నారు. బ్రహ్మంసాగర్ కింద 90 వేల ఎకరాలను నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీపీపీకి 1.4 టీఎంసీల నీటిని కేటాయిస్తామన్నారు. టీడీపీ హయాంలో ప్రాజెక్టులను ఏమాత్రం పట్టించుకోలేదని సీఎం విమర్శించారు. (మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేస్తాం : సీఎం జగన్) సభలో సీఎం ప్రసంగిస్తూ.. 'బ్రహ్మంసాగర్ ప్రాజెక్టులో 17 టీఎంసీ లు పూర్తి సామర్థ్యం వైఎస్సార్ హయాంలో జరిగింది. గతంలో భారీ వరదలు వచ్చినా డ్యాంలు నిండలేదు. బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు కింద 90 వేల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ఆర్టీపీపీకి 1.4 టీఎంసీల కేటాయింపు చేస్తాం.

2008లో వైఎస్సార్ జారీ చేసిన 224 జీవోపై చంద్రబాబు నిర్లక్ష్యం వహించారు.

కుందూ నదిపై చేపట్టిన మూడు ప్రాజెక్టుల వల్ల వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాలకు మేలు జరుగుతుంది. రూ.2300 కోట్ల తో ఈ పనులు చేపడుతున్నాం. ఈ ఏడాది భారీ వరదలు రావడంతో.. శ్రీశైలం గేట్లు ఎనిమిది సార్లు ఎత్తాం. ప్రకాశం బ్యారేజీ నుంచి 800 టీఎంసీల నీరు వ ృథాగా సముద్రంలో కలిసింది. వరద నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాం.

గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో ప్రధాన ప్రాజెక్టు కాలువలను వెడల్పు చేయలేదు. అందుకే వరద నీరు వృథాగా సముద్రంలోకి వెళ్తోంది. రాయలసీమ ఇరిగేషన్ కాలువల సామర్థ్యం చంద్రబాబు పెంచి ఉంటే వరద నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకునే వాళ్లం. రూ.23000 కోట్ల రూపాయలతో సీమలోని అన్ని సాగునీటి కాలువ సామర్థ్యం పెంచుతున్నాం. మొత్తం 60 వేల కోట్లతో సాగునీటి తరువాయి 2లో..

## ఉక్కు నిర్మాణం పూర్తి చేస్తాం

వైఎస్సార్ కడప: జిల్లాలో ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన చేయడం తన జీవితంలో మరచిపోలేని రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఉక్కు కర్మాగారాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. సోమవారం జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లెలో కడప ఉక్కు కర్మాగారానికి సీఎం వైఎస్ జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ.. 'జిల్లాకు స్టీల్ ప్లాంటు రావాలని.. అభివ ృద్ధి బాటలో పరుగులు పెట్టాలని చాలా ఏళ్లుగా అనుకున్నాం. నాన్నగారి హయాంలో జిల్లా అబివ ృద్ధికి బీజాలు పడ్డాయి. కానీ ఆయన చనిపోయిన తరువాత జిల్లా అభివ ృద్ధిని పట్టించుకునేవారే లేకుండా పోయారు.

సరిగ్గా ఎన్నికలకు ఆరు నెలల ముందు ఒక పెద్ద మనిషి వచ్చి టెంకాయ కొట్టాడు. ఐదేళ్లు పాలించడానికి ప్రజలు అధికారమిస్తే.. నాలుగేళ్లు ఏమి చేయకుండా ఎన్నికలకు ఆరు నెలల ముందు టెంకాయ కొడితే మోసం అంటారు. అదే అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే టెంకాయ కొడితే చిత్తశుద్ధి అంటారు. పాలనలో తేడాను ప్రజలు గమనించాలి. ఈ పరిశ్రమ తరువాయి 2లో..




## మృతదేహాలకు ఎంబామింగ్ జరగలేదు

- రీపోస్ట్‌మార్టం కొనసాగుతోంది
- గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రవణ్‌కుమార్



హైదరాబాద్: హైకోర్టు ఆదేశాల మేరకు దిశ కేసు నిందితుల మృతదేహాలకు రీ పోస్ట్ మార్టం కొన సాగుతోందని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రవణ్‌కుమార్ తెలిపారు. తెలంగాణతో సంబంధంలేని డాక్టర్లతో ప్రక్రియ చేపట్టాలని న్యాయస్థానం స్పష్టం చేయడంతో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( ఎయిమ్స్).. నలుగురు నిపుణులతో కూడిన బృందం రీ పోస్ట్ మార్టం నిర్వహిస్తోంది.

ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ సోమవారమిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పోస్ట్ మార్టం మొత్తం వీడియో రికార్డ్ చేస్తున్నామని తెలిపారు. సీడీ, పెన్ డ్రైవ్ ద్వారా వైద్యులు హైకోర్టుకు నివేదిక అందిస్తారని ఆయన తెలిపారు. సాయంత్రం 5 గంటల లోపు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందిస్తామన్నారు. రెండు అంబులెన్స్ వాహనాల్లో వారి గ్రామాలకు పంపిస్తామని ఆయన పేర్కొన్నారు.

పోస్ట్ మార్టంలో గాంధీ వైద్యులు తరువాయి 2లో..

## 27న రాజధానిపై తుది నిర్ణయం



విశాఖపట్నం : రాజధాని పేరుతో చంద్రబాబు నాయుడు పేద ప్రజల భూములను దోచుకున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. గత ఐదేళ్ల చంద్రబాబు పాలనలో తరువాయి 2లో..

## తాగునీటి సమస్య తీరనుంది

**— యంపీ అవినాష్**

వైఎస్సార్ కడప : కేసీ, తెలుగుగంగ ఆయకట్ట స్థిరీకరణ చారిత్రాత్మకమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. కడప జిల్లాలో సోమవారం కుందు నదిపై మూడు రిజర్వాయర్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే మైదు కురు నియోజకవర్గంలో మౌలిక సదుపాయల కల్పన, జొలదరాసి వద్ద 0.8 టీఎంసీల సామ ర్థ్యంలో రిజర్వయర్, రాజోలి ఆనకట్టకు ఎగువన 2.95 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్, జొన్నవరం వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారు. కరువు ప్రాంతాలపై సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, రాయలసీమను సస్య శ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎంపీ అవినాష్ తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కన్న కలలను వైఎస్ జగన్ సాకారం చేస్తున్నారని, రాయలసీమ ప్రాజెక్టులపై చంద్రబాబు



నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అనేక ఉద్యమాలు చేసినా టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాజోలి, జలదరాసి, కందు ప్రాజెక్టులు చరిత్రలో నిలిచిపోతాయని, రాయలసీమలో తాగునీటి సమస్యలు తీరనున్నాయని ఆయన అన్నారు.




## పార్టీ పూర్వవైభవానికి కృషిచేస్తా

గ్రేటర్ గెలుపే లక్ష్యం .. త్వరలోనే వార్డు స్థాయి పర్యటనలు ప్రారంభిస్తా

కాంగ్రెస్ పార్టీ విశాఖ నగర తాత్కాలిక అధ్యక్షునిగా సంకు వెంకటేశ్వర రావు నియామకం



విశాఖపట్నం : విశాఖ మహానగరంలో జాతీయ కాంగ్రెస్ పార్టీని గ్రేటర్ స్థాయిలో పూర్వ వైభవానికి పార్టీ శ్రేణులతో సమన్వయంగా పని చేస్తూ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నగర కాంగ్రెస్ కమిటీ తాత్కాలిక అధ్యక్షుడుగా నియమియులైన సంకు వెంకటేశ్వరరావు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి గ్రేటర్ పరిధిలో పూర్వ అధ్యక్షుడు బెహరా భాస్కరరావు తరువాత కొంతకాలం అధ్యక్ష పదవి ఖాళీగా ఉండడంతో ఉపాధ్యక్షునిగా కొనసాగుతున్న సంకు వెంకటేశ్వరరావు పార్టీకి అండదండలుగా నిలిచారు. ఈ కాలంలో పార్టీ పటిష్టతకు వెంకటేశ్వరరావు చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర కమిటీ పూర్తి స్థాయి అధ్యక్షునిగా నియమించేందుకు సమాయత్తం తరువాయి 2లో..

## విశాఖ ఉత్సవ్ ముఖ్యమంత్రితో ప్రారంభం

వార్త 8వ పేజీలో..



# ఈ నెల 28, 29 తేదీలలో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## - గిరిజన గ్రామాల్లో విస్తృత ప్రచారం



చీడికాడ : ఏజెన్సీని ఆనుకొని ఉన్న నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్డ్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28, 29 తేదీలలో రావికమతంలో జరుగు జిల్లా మహసభలను జయప్రదం చేయాలని గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యులు సిహెచ్ రాజు పిలుపునిచ్చారు. సోమవారం వాలాబు, గర్సింగి, చింతలపూడి పంచాయతీ గిరిజనులు తో సమా వేశం నిర్వహించారు. అనంతరం వారుమాట్లాడారు దశాబ్దాల కాలం నుండి నాన్ షెడ్యూల్ ఎరియాలోని గిరిజనులు ఉద్యోగం, ఉపాధి, విద్యా, వైద్యం 1/70 భూ బదలాయింపు చట్టం వర్తిక పోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ధనవంతులు గిరిజనులు భూములు అక్రమించుకొని అన్యాక్రాంతం చేసారని తెలిపారు. నేలరోజులు క్రితం ప్రభుత్వ గిరిజన సలహమండలి, అడవుడిగా, జిల్లాలోని, 91 గ్రామాలును 5వ షేడ్యూల్ లోని చేర్చాలని తీర్మానం చేయడం, దీన్ని మరల గిరిజన మంత్రి దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపి తరువాత ఆలోచిస్తామని మాటమార్చడం అంటే నాన్ షేడ్యూల్ ఏరియా లోనిభూస్వాములు వత్తిడి ఎంత ఉందో అర్ధ మౌతుందని తెలిపారు దీనీవలన గిరిజనులు మరింత వెనుకకు నెట్టబడతారాని తెలిపారు ఇప్పటికే నాన్ షేడ్యూల్ ఏరియాలో గిరిజనులు అబివృద్ధికి అమాడదూరం లో ఉన్నారని తెలిపారు గతంలో ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సిలో గాని గ్రామసచివలయ ఉద్యోగాల్లో గాని జిఓ నెంబరు 3 వర్తించకపోవటం ఈప్రాంతంలో ని గిరిజన యువతీ యువ కులు మానశిక క్షోభకు గురికావడంజరిగిందని అన్నారు. భూములు పోగోట్టుకోని అదే భూముల్లో భూస్వాములు దగ్గర కూలిలుగ పనిచేయటం జరుగు తుందని తెలిపారు.అందుకనే భవిష్యత్తు తరాల భవిష్యత్తు కోసం ప్రజా ఉద్యమాన్ని ఉధ ృతం చేయటం కోసం ఈమహసభల్లో చర్చిస్తామని దీనికి గిరిజన సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి ,పి అప్పలనర్స గిరిజన సంఘం సలహదార్లు కె గోవిందా రావు ,కె లోకనాధం ముఖ్య అతిథిలు గ హజరు హాజరవుతారని తెలిపారు. రావికమతం లో శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభ మైన ఈ మహాసభలకు కదలిరావాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మామిడి దేముడు, కాశిసన్యాసి, సీహెచ్ లక్షమణ ,డి. శంకర్రావు, యం బీమరాజు, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పొలంబడి పై అవగాహన సదస్సు



కాట్రేనికోన : కాట్రేనికోన మండలం లో సోమవారం డా వైయస్సార్ పొలంబడి పై కొత్తగా జాయిన్ ఐనా వ్యవ సాయకు లకు, ఉద్యాన సహాయకులకు ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో పురుగు మందుల విషప్రభావం మానవుని పై ఏ విధంగా ఉంటుందో తెలిపే చార్ట్ గీసి వ్యవసాయ అధికారులు తెలియజేశారు, ఫీల్డ్ విజిట్, పొలంబడి సూత్రాలు గురించి చెప్పడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం లో కాసాయాలు తయారీ విధానం గురించి చెప్పడం జరి గింది. ఈ కార్యక్రమంలో కె.వెంకటేశ్వర్లు మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటవురట్ల టీడీపీ కమిటీ అధ్యక్షునిగా శ్రీను

కోటవురట్ల : కోటవురట్ల మేజర్ పంచాయతీ టీడీపీ కమిటీ అధ్యక్షులుగా బత్తుల శ్రీను ఎన్నికయ్యారు. టీడీపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కోటవురట్లలో ఈ ఎన్నికలను నిర్వహించారు. పరిశీలకులు జానకి శ్రీను, పినపాత్రుని బాబ్జి గ్రామంలో పార్టీ శ్రేణులతో సమావేశమై గ్రామ కమిటీ ఎన్నికలను నిర్వహించారు. దీనిలో బత్తుల శ్రీనును అధ్యక్షులుగా మరో 18 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూర్యారావు, బత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న జ్వరాలు

## మంచం పట్టిన తడపర్తి

కోటవురట్ల : గిరిజన గ్రామాలైన తడపర్తి, ఆక్సాహబ్పేట గ్రామాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయి. టి.జగ్గంపేట పంచాయతీ శివారు ఆక్సాహబ్పేట, తడపర్తి గ్రామాల మండల కేంద్రానికి సుమారు 20కిలో మీటర్ల దూరంలో ఉంది. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక చెన్నాడ దేముడు కుటుంబానికి చెందిన ఆరుగురు మంచం పట్టారు. గ్రామాల్లో 30 మందికి పైగా జ్వరాలతో బాధలు పడుతున్నారు. వీరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే తడపర్తి నుంచి కె.వెంకటాపురం ఐదు కిలో మీటర్లు కాలినడకన వెళ్లి అక్కడ నుంచి 10 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం సరిగా అందక మరికొంత మంది నర్సీపట్నం, తుని ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరపీడితులకు మందులు పంపిణీ చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



17వవార్డు బీజేపీ అధ్యక్షునిగా ఎన్నికైన న్యాయవాది కదిరి రాముని అభినందిస్తున్న మహారాష్ట్ర విశ్రాంత గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్రావు పార్టీ ఆఫీసులో జరిగింది.

# సచివాలయాలతో సుస్థిర పాలన

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు



కోటవురట్ల : సచివాలయాలతో సుస్థిర పాలన సాధ్యమౌతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మండలంలో కొడవటిపూడి, వెంకటాపురం, కోటవురట్ల, కైలాసపట్నం గ్రామాల్లో సచివాలయాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్.జగన్మోహన్రెడ్డి జగన్ ప్రభు త్వంపై ప్రతిపక్షాలు అనవసరమైన విమర్శలు చేయడం సబబు కాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంతోషంగా ఉన్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ పైల రమేష్, మాజీ జెడ్పీటీసీ వెంకట లక్ష్మి, పెట్ల బాబులు, రాంబాబు, నాగేశ్వరరావు, తహశీల్దార్ రామారావు, ఎంపిడిఒ సువర్ణరాజు, పిఆర్ జెఇ వర్మ పలువురు పాల్గొన్నారు.

# పోడు బంజరు భూముల సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని ధర్నా



ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న రైతులు

నర్సీపట్నం : పోడు, బంజరు భూమి సాగు రైతులకు పట్టాలు ఇవ్వాలని గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి డి.వెంకన్న మాట్లాడుతూ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం అటవీ హక్కుల పత్రాలు ఇవ్వాలన్నారు. ఏజెన్సీకి అనుకోని ఉన్న గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.వెంకటస్వామి, సిఐటియు నాయకులు కార్యదర్శి డి.సత్తిబాబు, సిఐటియు రోలుగుంట మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 27వవార్డులో బాలయేసు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో పాల్గొన్న సాయిపూజ ఫౌండేషన్ ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, క్రీస్తు సంఘం నిర్వాహకులు కరుణాసాగర్, దయాసాగర్, పీలా వెంకటలక్ష్మి, జార్జి పాస్టర్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మృతదేహాలకు ఎంబామింగ్ జరగలేదు

ఎవ్వరూ పాల్గొనలేదని డాక్టర్ శ్రవణ్ కుమార్ చెప్పారు. గతంలో ఫోరెన్సిక్ వైద్యులు చేసింది ఏంటో తమకు తెలియదని.. నింబంధనల ప్రకారం జరిపారని ఆయన పేర్కొన్నారు. కాగా నిందితుల మ ృతదేహాలకు ఎంబామింగ్ ఏమి జరగలేదని చెప్పారు. 2-4 రోజులు రీ ఫ్రిజిరేటర్లో పెట్టామని.. మ ృతదేహాలు 50శాతానికి పైగా డి కంపోజ్ అయ్యాయని ఆయన తెలిపారు. ప్రత్యేక వైద్యుల బ ృందం అడిగిన యంత్ర పరికరాలను తాము సమకూర్చామని డా. శ్రవణ్ తెలిపారు. శీతాకాలం వల్ల మ ృతదేహాలు ఇంకా అలాగే ఉన్నాయని.. అదే వేసవికాలంలో అయితే మూడు రోజుల్లో డీ కంపోజ్ అవుతాయని అన్నారు. ఒక్కో మ ృతదేహం రీ పోస్ట్ మార్టం చేసేందుకు 1 గంట సమయం పట్టే అవకాశం ఉందని డా. శ్రవణ్ తెలిపారు. రీ పోస్ట్ మార్టం పూర్తి అయిన తర్వాత వైద్యులు సాయంత్రం 7:30కి ఢిల్లీకి వెళ్లతారని ఆయన చెప్పారు.

# ఉక్కు నిర్మాణం పూర్తి చేస్తాం




ద్వారా ప్రత్యక, పరోక్షంగా 25వేల మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి నెలకొంటుంది. అక్షరాల రూ. 15 వేలకోట్ల రూపాయలతో పునాదిరాయి వేశాం. స్టీల్ ప్లాంట్కు కావాల్సిన ఐరన్ ఓర్ కోసం ఎన్ఎండీసీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంద'ని తెలిపారు. అంతకముందు, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి కలల ప్రాజెక్టు అయిన కడప ఉక్కు కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.15 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె వద్ద ఈ కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు. ఏడాదికి 30 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ఈ కర్మాగారానికి రాష్ట్ర ప్రభుత్వం సున్నపురాళ్లపల్లి, పెదనందలూరు గ్రామాల్లో 3,275.66 ఎకరాలను కేటాయించింది. ఈ కర్మాగారానికి గండికోట రిజర్వాయర్ నుంచి 2 టీఎంసీల నీటిని సరఫరా చేయనున్నారు.

# సీమ రుణం తీర్చుకున్నా

ప్రాజెక్టుల పనులు చేపడుతున్నాం. గోదావరి నది నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వ ృధాగా వెళ్తోంది. క ృష్ణ, గోదావరి జలాలతో ఏపీని సస్యశ్యామలం చేస్తాం. రాయలసీమ రుణం తీర్చుకునే అవకాశం కల్పించిన ప్రజలకు ధన్యవాదాలు' అని అన్నారు. ప్రాజెక్టులో భాగంగా జోలరాసి వద్ద 0.8 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నారు.

అలాగే రాజోలి ఆనకట్టకు ఎగువన 2.95 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించనున్నారు. జొన్నవరం వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టి.. వరద సమయంలో 8 టీఎంసీ ల నీటిని దువ్వూరు చెరువులోకి ఎత్తిపోస్తారు. అక్కడి నుంచి బ్రహ్మంసాగర్కు తరలించి తెలుగుగంగ ఆయకట్టు స్థిరీకరణ చేస్తారు. ఈ ప్రాజెక్టు ద్వారా మైదుకూరు, బద్వేలు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల తాగునీటి సమస్య తీర్చేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోంది. అలాగే కేసీ, తెలుగు గంగ ఆయకట్టు స్థిరీకరణ దిశగా చర్యలు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ. 2234 కోట్ల రూపాయల వ్యయం చేయనున్నారు. దీంతో రాయలసీమకు నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

# పార్టీ పూర్వవైభవానికి కృషిచేస్తా

అవుతున్న తరుణంలో వెంకటేశ్వరరావుకు తాత్కాలిక ఉపాధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ యడ్ల అదిరాజు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వరావు ప్రస్తుతం నగర పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు గా పనిచేస్తున్నారు. సిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆదిరాజు వెంకటేశ్వరావుకు సూచించారు. ఈ సందర్భముగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి క ృషి చేస్తానని స్పష్టంచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తూ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలియజేశారు. త్వరలోనే గ్రేటర్ పరిధిలోని అన్ని వార్డులలో విస్తృత పర్యటనలు చేపట్టి స్థానిక ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలియజేశారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులకు కొదవలేదని, పార్టీకి బలమైన కేడర్ ఉందని, వీరందరినీ సమాయత్తం చేసి సమన్వయంగా పని చేస్తూ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయగలనని తెలియజేశారు. పార్టీ అధినేత సోనియా గాంధీ, పార్టీ కార్యదర్శి రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నాయకత్వాన్ని బలపరిచే విధంగా పార్టీని నడిపిస్తానని పేర్కొన్నారు. తనను ఈ పదవిలో నియమించడం పట్ల పార్టీ పెద్దలకు, సీనియర్ నాయకులకు సంకు వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# 27న రాజధానిపై తుది నిర్ణయం

రూ. వేలకోట్ల అవినీతి జరిగిందన్నారు. ఇంతకాలం చేసిన దోపిడీ చాలక.. ఇప్పుడు అమాయక రైతును రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును నమ్మి మోసపోవద్దని రైతును కోరారు. అమరావతిలో ఆందోళన చేస్తున్న రైతులు నిరసనలు విరమించాలని కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇంతకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అభివ ృద్ధి పరచి వారికి అందజేస్తామని చేశారు. జీఎన్ రావు కమిటీ అందజేసిన నివేదికపై ఈ నెల 27న నిపుణులతో చర్చించి, రాజధానిపై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజలు మధ్య అసమానతలు ఉండకూడదని, అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చేందాలనే మూడు రాజధానులు ప్రతిపాదన తెచ్చామన్నారు. గత రెండు రోజులు నుంచి అమరావతి ప్రాంతంలో కొందరు నిరసన చేస్తుంటే ప్రతి పక్ష నేత చంద్రబాబు ఆ ప్రాంతానికి వెళ్లి ముసలి కన్నీరు కారున్నారు. సచివాలయం, హైకోర్టు ఉండడం వల్ల ఏ ప్రాంతం అభివ ృద్ధి జరగదు అని చంద్ర బాబు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో దుర్భాలాడిస్తున్నారు. రాజధాని, రాజధాని కట్టడాలు పేరు చెప్పి వేల కోట్లు దోచుకున్న చంద్రబాబు.. ఇప్పుడు వచ్చి మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. గత ప్రభుత్వ దోపిడిని అమరావతి వాసులు అర్థం చేసుకోవాలి. మోసపూరిత వ్యక్తుల మాటలు నమ్మోద్దు. రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏ ఒక్క వర్గానికి అన్యాయం జరగకుండా చూసుకుంటాం. జీఎన్ రావు కమిటీ నివేదికను ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు. బీజేపీ నాయకులు సైతం వికేంద్రీకరణపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విజయలక్ష్మికి రైటర్స్ అకాడమీ



విశాఖ సిటీ: ప్రతి యేటా ప్రతిష్టాత్మకంగా ఇచ్చే రైటర్స్ అకాడమీ అవార్డు 2019కిగాను ప్రముఖ రంగస్థల నటి కె.విజయలక్ష్మికి ఇవ్వడానికి నిర్ణయించినట్టు సంస్థ చైర్మన్ వి.వి. రమణమూర్తి తెలియజేశారు. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేయడం జరుగుతుంది. విజయలక్ష్మి గత 50 సంవత్సరాల నుంచీ నాటక రంగానికి విశేష సేవలందిస్తూ ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల్లో ప్రముఖ పాత్రను నిర్వహించారు. దాదాపు 200 నాటకాల్లో నటించి పది వేల ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ప్రతిష్టాకరమైన ఆరు నంది అవార్డులను కైవశం చేసుకొని రంగస్థల మహానటిగా కీర్తిప్రతిష్టలను అందుకున్నారు. విశాఖ నగరానికి చెందిన విజయలక్ష్మి చిన్నతనం నుంచి నటన పట్ల ఆసక్తిని కనబరచడమే కాకుండా అద్భుతమైన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించి తెలుగు రాష్ట్రాల నాటకాభిమానుల హృదయాల్లో చెరగని ముద్రను సంపాదించుకున్నారు.

డిసెంబరు 25, బుధవారం సాయంత్రం 5 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

# ఘనంగా పీవీ 15వవర్ధంతి

యస్.రాయవరం: యలమంచిలిలో గల పీవీ కాంప్లెక్స్ వద్ద మాజీ ప్రధాని పివి.నరసింహారావు 15వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పాఠశాల ఛైర్మన్ సిహెచ్.సోమేశ్వరరావు చేతుల మీదుగా ఈ పుష్పమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రి అయిన తొలి తెలుగువాడు, బహుభాషా కోవిదుడు అయిన పీవీని తెలుగువారు మరిచిపోవడం కడు శోచనీయమన్నారు. ఇటువంటి మహనీయుణ్ణి స్మరించు కోవడం, వారి బాటలో నడవడం యువత నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరరావు, వసంతవాడ పురుషోత్తమరాజు, రాచకొండ పట్టాభి రామయ్య, పెద్దింటి సూర్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్, కూచిమంచి శ్రీనివాస్, సూర్యనారాయణ, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# సూర్యగ్రహణం వీక్షించండి..

## ప్రకృతిలో జరిగే అద్భుతాలను ఆస్వాదించండి..

### పిల్లలకు ఫిల్టర్స్ పంపిణీ చేసిన వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్



విశాఖ సిటీః వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సోమవారం ఉదయం శివాజీ పార్కులో సూర్యగ్రహణం వీక్షించే ఫిల్టర్స్ పిల్లలకు అందజేసింది. డిసెంబర్ 26న ఉదయం 8.08 గంటల నుండి ఉదయం 11.16 గంటల వరకు సూర్యగ్రహణం ఉంటుంది. దీనిని అందరూ చూడవచ్చు. సూర్యగ్రహణంపై ఉన్న అపోహలను తొలగించే ఉద్దేశంతో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ జన విజ్ఞాన వేదిక సహకారంతో నగరంలో ఉన్న 50 కేంద్రాలలో సూర్యగ్రహణం చూసే ఏర్పాటుకు ఫిల్టర్స్‌ను సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నగర కార్యదర్శి సిహెచ్. మూర్తి వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వాలంటీర్లు ఆర్గనైజరు టాన్యా, దేవి, పుష్ప, హారిక, దేవిక, నిహారిక, భాగ్యలక్ష్మి, అంబికా మొదలైన వారు పాల్గొన్నారు.

సూర్యగ్రహణం చూడడం వలన ఎటువంటి హాని జరగదు. డైరెక్టుగా చూడకూడదు. ఫిల్టర్ ద్వారా చూడవచ్చు. ఆ రోజు గాని ఆ సమయంలో గానీ ఎటువంటి మార్పులు జరగవు. భూమి సూర్యుడు-చంద్రుడు మధ్య పరిపూర్ణ భ్రమణంలో జరిగే మార్పు మాత్రమే సూర్యగ్రహణం. అందుకని ప్రత్యక్షంగా చూడడం ద్వారా దాని పట్ల ఉన్న అపోహ తొలగిపోతాయి. ఎవరు ఎక్కడ ఉన్నా.. స్కూల్ కావచ్చు, ఆఫీస్ కావచ్చు, కాలేజీ, వర్క్ ప్లేస్.. ఎక్కడి నుంచైనా ఈ ఫిల్టర్ ద్వారా సూర్యగ్రహణం చూడవచ్చు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలకి దీనిని చూపించటం ద్వారా శాస్త్రీయ అవగాహన కల్పించిన వారు అవుతారు. అన్ని చోట్ల పిల్లలకి దీనిపై వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ అవగాహన కల్పించిచాలని కోరారు.

## 25న శ్రీ విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 18వ వార్షికోత్సవం

భీమునిపట్నం : విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 18వ వార్షికోత్సవం భీమిలి శాఖ ఐ.ఎన్.ఎస్ కళింగ రోడ్, భీమిలిలో ఈనెల 25న నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠ నవమ పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా ఆధ్యాత్మిక మార్గం- త్రయీసాధన అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేయనున్నట్లు తెలిపారు. అందువల్ల ఆధ్యాత్మిక బంధువులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు.

# మహిళా భద్రత పై గీతం ఎన్ఎస్ఎస్ ర్యాలీ



సాగర్‌నగర్ః మహిళల భద్రత వారిపై జరుగుతున్న నేరాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం గీతం ప్రాంగణంలో భారీ ర్యాలీ నిర్వహిచారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిలు మహిళా భద్రత పై వీదినాటకను ప్రదర్శించారు. బాలల, మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి భాద్యత అని తెలియ జెప్పుంతు ఆకట్టుకునే నినాదాలతో చైతన్యపరిచింది. ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ షేక్ షంషుద్దీన్ ఆధ్వర్యలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, స్టూడెంట్ కోఆర్డినేటర్‌లు సింధూ, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బేస్ బాల్ పోటీలకు ఆమేయ విద్యార్థి



భీమునిపట్నం: సంగివలస అమేయా వరల్డ్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థి దినేష్ కుమార్ బేహెరాకు చైనీస్ తైపీలో ఈ నెల 24 నుండి 31 వరకు జరుగబోయే అంతర్జతీయ జూనియర్ బేస్ బాల్ పోటీలకు భారత జట్టు కు ఎంపికయ్యాడని స్కూల్ డైరెక్టర్ తులసి మండవ తెలిపారు. అంతర్జాతీయ బేస్ బాల్ టీమ్ లో స్థానం దక్కించుకోవడం చాలా ఆనందంగా వుందని, స్కూల్ మరియు జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ దినేష్ ఎంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థి అని, ఆటల పట్ల వున్న ఆసక్తి క ృషి వలన ఈ స్థాయికి చేరడానికి ఎంతో సాధన చేశాడని తెలిపారు. మా స్కూల్ లో ఎంతో మందికి తను ఆదర్శంగా నిలిచాడని చెప్పారు. అలాగే తను ఈ స్థాయి కి చేరడానికి క ృషి చేసిన మా పి ఈ టి, కోచ్, మరియు జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ కి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, బోరా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ లేని ఆహార పదార్థాలతోనే ప్రజారోగ్యానికి భద్రత

### గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్‌చంద్రబాబు



సాగర్‌నగర్ః కల్తీ లేని ఆహర పదార్థాలను స్వీకరించడం ద్వారానే ప్రజారోగ్యానికి భద్రత చేకూరుతుందని దీనికి గాను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ ఎస్ఎస్ఎఐ) చేస్తున్న కృషి అభినందనీయమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు పేర్కొన్నారు. గీతం మైక్రోబయాలజీ మరియు ఫుడ్ సైన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్షిత ఆహారం పై వర్క్‌షాప్‌లో సోమవారం ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆహర ఉత్పత్తుల ప్రోసెసంగ్ పరిశ్రమల సంఖ్య పెరుగుతున్న కొద్ది నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యత పెరుగుతూ వస్తోందన్నారు. వివిధ రకాల ఆహర పదార్థాల ప్యాకింగ్‌లపై ఎఫ్ ఎస్ఎస్ఐ ప్రమాణిక గుర్తును పరిశీలించిన మీదటే వాటిని కొనుగోల చేయాలన్నారు.

మైక్రోబయాలజీ విభాగం అధిపతి డాక్టర్ వై. విమల మాట్లాడుతూ పోషకాహారం, ఆహర భద్రత, సురక్షిత ఆహారం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయన్నారు. ఈ వర్క్‌షాప్‌నకు ఎఫ్ఎస్ఎస్ఎఐ ఆడిటింగ్ నిపుణుడు డాక్టర్ చాగంటి ఆంజనేయులు హజరై ప్రసంగిస్తూ రక్షిత ఆహరానికి సంబంధించి ఆహర పరిశ్రమలు అనుసరించాల్సిన నియమ, నిబంధనలు, ప్రమాణాలు వివరించారు. వర్క్‌షాప్‌లో భాగంగా ఆహర ఉత్పత్తుల స్టోరేజ్, ప్యాకింగ్, వివిధ ఆహర పదార్థాలలో వాడే పరిమిత రసాయనాలు, రంగులు, చట్టాల పరిధిని వివరించనున్నట్లు కో-ఆర్డినేటర్లు ప్రొఫెసర్ ఆర్.జ్ఞానప్రసూన, డాక్టర్ వి.రజని చౌదరి తెలిపారు.

## జనవరి 8న దేశ వ్యాప్తంగా జరుగు సిఐటియు సమ్మెను జయప్రదం చేయాలి

### యూనియన్ ఉపాధ్యక్షుడు కె.రాము



సబ్బవరంః దేశ వ్యాప్తంగా 2020 సంవత్సరం జనవరి 8వ తేదీన సిఐటియు తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.రాము పిలుపునిచ్చారు. సబ్బవరం మండల కేంద్రంలోని స్థానిక భవన నిర్మాణ కార్మికులు భవనం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా యూనియన్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో కార్మిక చట్టాలపై బిజెపి దాడులకు తెగబడుతోందన్నారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన లేబర్‌కోడ్‌లు ఆమోదం పొందితే కార్మికుల ఉనికి దెబ్బతింటుందన్నారు. పారిశ్రామిక వేత్తలు జేబులు నింపేందుకు ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తీసుకు వస్తుందని దీని వలన 40 కోట్ల కార్మిక వర్గం బానిసలుగా మారాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ దాడులు అడ్డుకునేందుకు కార్మికులు, ఉద్యోగులు, పెద్ద ఎత్తున దేశ వ్యాప్త సమ్మె జనవరి 8న జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు ఐదు డిమాండ్స్‌ను ఉంచారు. 1. బిల్డింగ్‌కు ఆధార్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ చట్టాన్ని రద్దు చేయాలి. 2. సుప్రీం కోర్టు చెప్పినట్లు అన్ని సంక్షేమ పధకాలు అమలు చేయాలి. 3.అర్హులైన వారికి పింఛన్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. 4. గృహ నిర్మాణం నకు పనిముట్లకు ఋణాలు ఇవ్వాలి. 5. సంక్షేమ పధకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షుడు పి అప్పలనాయుడు, కార్యదర్శి గొంతిన చంటి, ముఠా కలాసి అధ్యక్షుడు బర్ల రమణ, సిపియం నాయకులు యు సత్యవతి, వి రమణమ్మ, జి గౌరీష్, నర్సింగరావు, గౌరీ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను పొందండి

యస్. రాయవరం : ఉచిత న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా హైకోర్టు జడ్జి టి. అమర్‌నాధ్ గౌడ్ బ్రాండిక్స్ మహిళలకు పిలుపునిచ్చారు. బ్రాండిక్స్‌లో ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. బ్రాండిక్స్‌లో పని చేస్తున్న కార్మికులకు ఎటువంటి వివాదాలు, తగాదాలు, కుటుంబ వ్యవహారాలు వంటివి ఎదురైనప్పుడు ఉచిత న్యాయ సేవా కేంద్రం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. న్యాయపరమైన సమస్యలు పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉండేవారన్నారు. ఈ సేవా కేంద్రం ద్వారా సమస్యను కోర్టు ద ృష్టికి తీసుకెళ్లి న్యాయం పొందవచ్చన్నారు. వారానికి ఒకరోజు బ్రాండిక్స్‌లో జిల్లా కోర్టు ద్వారా ఒక న్యాయవాది బ్రాండిక్స్‌కు వస్తారన్నారన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకెళ్లి సలహాలు పొందవచ్చన్నారు. కోర్టులో పోరాడాలనుకునే వారికి వారి తరపున వాదించడానికి ముందుకు వస్తారని తెలిపారు. భార్యాభర్తల గొడవలు వంటి వాటికి కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. ఇటువంటి అవకాశం కల్పించిన బ్రాండిక్స్‌ను ఆయన అభినందించారు. బ్రాండిక్స్ ఇండియా పాట్నర్ దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్‌లో పని చేసే మహిళా కార్మికులకు ఎదురయ్యే సమస్యలపై పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగనవసరం లేదన్నారు. నిరుపేదలపై ఆర్థికభారం పడకుండా ఉచిత న్యాయ సేవలు ప్రారంభించామన్నారు.


**ఉత్తర రైల్వే**

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స మేనేజర్/ఉత్తర రైల్వేకు
ప్రొగ్రాం వేలం సవరణ

దిగువ ఇవ్వబడిన సవరణ డిసెంబర్ 2019 నెల కొరకు ఉత్తర రైల్వే యొక్క వేలం కార్యక్రమం

| క్ర.స | సంక్షిప్త వివరణ | ప్రచురించినది | ఎక్స్‌ట్రా ఇ-వేలం/సవరణ |
|---|---|---|---|
| 01 | డిప్యూటి. సిఎంఎం/జెయుడిడబ్ల్యూ | 26.12.2019 | 27.12.2019 |

ఇతర అన్ని వేలం తేదీలు అన్ని యథాతథంగానే ఉంటాయి. పూర్తి వివరాలను ఇ-వేలం రైల్వే వెబ్‌సైట్ www.ireps.gov.in లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును.
నెం. 117/వేలం ప్రొగ్రాం/అమ్మకం/2019-20 తేదీ: 23.12.2019 4100/19

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# బోరుబావులకు భూమి పూజ

### మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు



సబ్బవరంః మండలంలోని అంతకాపల్లి పంచాయతీకి మండల పరిషత్ నుంచి రెండు లక్షల 25 వేల రూపాయల నిధులతో మూడు బోర్లు మంజూరయ్యాయి. మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవిందా ముఖ్య అతిథులుగా పాల్గొని మూడు బోరు బావులుకు సోమవారం భూమి పూజ చేశారు. ఈ 3 బోర్లు అంతక పల్లిలోని కుమ్మరి వీధి ఒకటి, రావులమ్మపాలెం లోని రజక వీధిలో 1, విశ్వ బ్రాహ్మణ వీధి 1, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు మాట్లాడుతూ అంతకాపల్లి పంచాయతీలో తాగు నీటికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మూడు బోరుబావుల తో తాగునీటి కొరత సమకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సబ్బవరపు దేవుడు బాబు, సబ్బవరపు శ్రీనివాసరావు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, గొర్లి ఎర్రి నాయుడు, రావాడ శ్రీరామ్మూర్తి, గొంప రమణ, జి ఉదయ భాస్కర్ , గొర్లి శ్రీనివాసరావు, బోకం శ్రీనివాసరావు, చిటికిరెడ్డి గౌరీశంకర్ , గొంప అప్పలనాయుడు, వనం సత్యనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మధర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### 60 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ .. ఎంపిడివో రమేష్‌నాయుడు



సబ్బవరంః నిరుపేదలకు మధర్ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిడిఓ రమేష్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని వారపాడు గ్రామంలో ఆదివారం మధర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రమేష్‌నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా 60 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనేక గ్రామాల్లో మధర్ ఛారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ట్రస్ట్ చేస్తున్నసేవలను చూసి అందరూ పేదలకు సహాయ సహకారాలందించాలని కోరారు. ట్రస్ట్ అధ్యక్షులు వి. సత్యగంగరాజు మాష్టరు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ, నిరుపేదలకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసామని, ప్రతీ నెలా నిరుపేదలకు ఆహార పొట్లాల పంపిణీ చేస్తున్నామన్నారు. వృద్ధాశ్రమము కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రస్ట్‌కు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు.

నిరుపేదలకు సేవ చేయడం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, కె సూర్యనారాయణ, పి శ్రీనువాసరావు, చైతన్య, శ్యామల, గంగునాయుడు, శివ, కార్తిక్, విజయమేరి, నాగరాజు, అప్పలరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై వివరణ

యస్. రాయవరం : మండలంలోని తురకలపూడి ఎంపిపి, జెడ్‌పి హైస్కూల్స్‌లో మహిళా సమత సొసైటీ జెఆర్‌పి జి.నాగమణి విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులపై వివరించారు. ప్రమాద సమయాల్లో టోల్ ఫ్రీ నెంబర్లు 100, 112 నెంబర్లకు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పి.శంకరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మె నోటీసు అందజేత

యస్. రాయవరం : వచ్చేనెల 8న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని పేర్కొంటూ సిఐటియు ఆధ్వర్యాన స్థానిక అంగన్వాడీ యూనియన్ నేతలు శనివారం సిడిపిఒకు సమ్మె నోటీసును అందజేశారు. అంగన్వాడీలకు రావాల్సిన హక్కుల సాధనకు సమ్మె చేస్తున్నట్లు సిఐటియు మండల అధ్యక్షుడు మహేష వెల్లడించారు.

అంగన్వాడీలతోపాటు అన్ని వర్గాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు ధర్మన్న పడాల్, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మోదకొండమ్మ సింహాచలం వెంకటలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌టియు జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### పిఆర్‌సి తక్షణమే అమలు చేయాలి హిమంది పైడిరాజు



సబ్బవరంః ఎస్‌టియు జిల్లా సంఘం అధ్యక్షులుగా హిమంది పైడిరాజును సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎస్‌టియు కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ ఎన్నిక జరిగింది.ఎస్‌టియు జిల్లా కమిటీ ఎన్నికకు పరిశీలకులుగా శ్రీకాకుళం జిల్లా ఎస్‌టియు అధ్యక్షుడు కె.ప్రభాకర్, రమణమూర్తి వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా శ్యామ్యూల్, కోశాధికారిగా దేముడుబాబును ఎన్నుకున్నారు. ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఆర్ జగదీష్‌బాబు, కె.సన్యాశిరావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో వి.ఎస్ శివాజీ, ఎం.వి కృష్ణకుమార్, డి. శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్‌టియు అధ్యక్షుడు హిమంది పైడిరాజు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు చేసి తక్షణమే పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేసారు. 398 వేతనంతో పనిచేసిన ఉపాధ్యాయులకు వెంటనే నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలని, డిప్యూటీ డిఆర్‌ఒ జెఎల్ పదోన్నతులు కల్పించాలన్నారు. తెలుగు మాధ్యమం, ఆంగ్లమాధ్యమం నిర్ణయించుకునే అవకాశం విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులు ఇవ్వాలని కోరారు. జివిఎంసి ఉపాధ్యాయులందరికీ ఇపిఎఫ్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేసారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు, మెడికల్ రీయంబర్స్‌మెంట్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి బి.వి రమణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆశీస్సులతో త్వరలో ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం

2004 లో మూతపడి, ప్రజలు పూర్తిగా మరిచిపోయి మరుగునపడిపోయిన ఆమదాల వలస షుగర్ ఫ్యాక్టరీ అంశాన్ని 2016 నుండి పరివర్తన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక ప్రజా సంఘాలు, జిల్లాలో గల చాలామంది సామాజిక స్ప ృహ కలిగిన యువత తో కలిసి అనేక ప్రజా పోరాటాలు మరియు కోర్టుల్లో న్యాయ పోరాటాలు ఫలితమే శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు తన సుదీర్ఘ పాదయాత్రలో ఆమదాలవలస సభలో తాను అధికారంలోకి వచ్చాక షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇవ్వడం. ఆ హామీకి అనుగుణంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు లోనే మూతబడిన ఫ్యాక్టరీ తెరిపించడానికి అధ్యయనం కోసం ఒక కమిటీని ఏర్పాటు చేశారు మన జగనన్న (G.O.RT.No.338 dated 11-12-2019). ఇది మన ఫ్యాక్టరీ తెరుచుకోవడానికి పడిన ఒక తొలి అడుగు. జగనన్న ఆశీస్సులతో, స్పీకర్ తమ్మినేని సీతారాం గారు మరియు మన జిల్లా ఇతర YSRCP నేతల సహకారంతో తొందరలోనే ఫ్యాక్టరీ తెరుచుకొని ఆమదాల వలసకు పూర్వ వైభవం వస్తుందని ఆశిద్దాం. అలానే కమిటీ ఫ్యాక్టరీ సందర్శనకు వచ్చినప్పుడు రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో ఫ్యాక్టరీ ఆవరణకు వచ్చి మన ఆకాంక్షను కమిటీకు నివేదించాల్సిన అవసరం వుంది.



**డా. చింతాడ రవికుమార్**

వైస్సార్సీపీ నాయకులు
పరివర్తన్ ట్రస్ట్
శ్రీకాకుళం జిల్లా

# విజయభాను
## సంపాదకీయం

### మానవీయంగా వ్యవహరించాలి

అరుణాచల్‌ప్రదేశ్ ఒక్కసారిగా భగ్గుమన్నది. అరుణాచల్ ప్రదేశ్‌కు చెందని ఆరు తెగలకు శాశ్వత నివాస పత్రాలను ఇవ్వాలనే సూచనలను పరిశీలిస్తుండటంతో స్థానిక తెగల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. నుంచి మూడురోజుల పాటు విధ్వంసకాండ సాగింది. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు ఆందోళన కారులు మరణించగా, పోలీసులతో పాటు పలువురు గాయపడ్డారు. ఈ ఆందోళన మూలంగా, స్థానికేతర తెగలకు శాశ్వత నివాస పత్రాలు ఇచ్చే ఆలోచననే విరమించుకుంటున్నామని ముఖ్యమంత్రి పేమా ఖండు ప్రకటించారు. కేంద్రం కూడా ఇదేరీతిలో ప్రకటన చేసింది. రెండు జిల్లాల్లో ఉన్న దాదాపు ఆరు స్థానికేతర తెగల వారికి శాశ్వత నివాస పత్రాలను ఇస్తామని బీజేపీ నాయకులు గతంలో హామీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం కమిటీ వేసింది. ఈ కమిటీ తమ నివేదికలో స్థానికేతర తెగలకు శాశ్వత నివాస పత్రాలు ఇవ్వాలంటూ నివేదిక ఇచ్చింది. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుండటంతో స్థానిక తెగలు ఆగ్రహించాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో అధికారం చేజిక్కించుకోవడం తప్ప అక్కడి ప్రజల మనోభావాలను పట్టించుకోవాలనే కనీస సంస్కారం బీజేపీ నాయకులకు లేకపోవడం వల్లనే ఇటువంటి సమస్యలు తలెత్తుతున్నాయి. 2014లో అరుణాచల ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 సీట్లలో కాంగ్రెస్ 42 గెలుచుకున్నది. కానీ ఆ తర్వాత అనేక విషాదకరమైన మలుపులు, ఫిరాయింపులతో బీజేపీ 48 మంది ఎమ్మెల్యేలను కూడగట్టుకొని అధికారం చేపట్టింది. దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన బీజేపీ స్థానిక తెగల అభీష్టానికి విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం పెద్ద తప్పిదం. ప్రాంతేతర తెగలకు ఏదైనా న్యాయం చేయదలుచుకున్నా, స్థానికుల ఆమోదంతో చేయడమే ప్రజాస్వామికం.

ఇటువంటి అప్రజాస్వామిక పోకడలను కీలకమైన సరిహద్దు రాష్ట్రంలోనే కాదు, ఎక్కడా అనుసరించకూడదు. కేంద్రంలో ఒకప్పుడున్న కాంగ్రెస్ పాలకులు కానీ, ఇప్పటి బీజేపీ పెద్దలు కానీ ఈశాన్య రాషాల్లోని జాతుల మనోభావాలను, సమస్యలను పట్టించుకోవడం లేదు. తమ ప్రాంతంలో తమ మనుగడకు ముప్పు వాటిల్లడాన్ని ఏ జాతీ సహించలేదు. అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మిజోరం తదితర రాష్ట్రాలు సందర్శకులు ఎక్కువ కాలం ఉండకుండా ఇన్నర్‌లైన్ పర్మిట్ సిస్టంను పెట్టుకోవడాన్ని కూడా ఇదే కోణంలో అర్థం చేసుకోవాలె. మణిపూర్ ప్రజలు కూడా సందర్శకుల ప్రయాణ పత్రాలను నియంత్రించే విధానం ఉండాలని భావిస్తున్నారు. మేఘాలయలోని ఖాసీ తెగ మహిళ ఖాసీయేతర వ్యక్తిని వివాహమాడితే ఖాసీ హోదాను కోల్పోతుందని ఖాసీ జిల్లా స్వయంపాలక మండలి నిబంధన పెట్టింది. గరో జిల్లా మండలి కూడా ఇతర తెగవారిని స్త్రీ పురుషుల్లో ఎవరు వివాహమాడినా గరో హోదా కోల్పోతారని నిబంధన విధించింది. ఈ నిబంధనలు చట్టపరంగా చెల్లుతాయా? ఆధునిక కాలంలో ఆమోదనీయమా అనే ప్రశ్నలు రావచ్చు. కానీ అక్కడి మహిళలను అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసే పోకడను అరికట్టడం, స్థానికేతరులు ఆక్రమణ ఉద్దేశంతో రావడం ఆయా తెగల్లో భయాందోళనలను సృష్టిస్తున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌లో తల్లిదండ్రులు ఇరువురు తమ తెగలవారు అయితేనే స్థానిక తెగల హోదా ఇవ్వాలనే భావన బలపడుతున్నది. ఇతర తెగలవారితో వివాహాలకు తాము వ్యతిరేకం కాదని, కానీ వివాహాల పేర తమ మనుగడకు ముప్పు వాటిల్లడాన్ని ఆమోదించలేమని వారంటున్నారు.

నాలుగేండ్ల కిందట ఈశాన్యంలోని వివిధ జాతులు సంస్థలు ఒకే వేదిక మీదికి వచ్చి తమ రక్షణ కోసం చర్చలు సాగించడం గమనించదగిన పరిణామం. ఈశాన్య ప్రాంతంలో స్థానిక తెగల అభివృద్ధి వ్యూహాలేవీ అమలుచేయడం లేదు. ఇతర ప్రాం తాల తాకిడికి, ఆధునికీకరణ పరిణామాలకు తట్టుకునే స్థాయికి అక్కడి తెగలు ఎదుగలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో స్థానికేతరులు దాదాపు 45 శాతానికి చేరుకున్నారని అంచనా. విస్తారంగా ఉన్న ప్రకృతి వనరులను ఉపయోగించు కోవడంపై ఆసక్తి చూపుతున్న ప్రభుత్వాలు, అక్కడి సామాజికాభివృద్ధిని పట్టించు కోవడం లేదు. లుక్ ఈస్ట్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ పేర ఈశాన్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తున్నారు. ఈశాన్యం మీదుగా తూర్పు, ఆగ్నేయాసియా దేశాలకు రవాణా మార్గాలను ఏర్పాటుచేయడం, వ్యాపారాభివృద్ధి సాగించ డం కోసం పథకాలు అమలవుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక తెగలను విభజించి పాలించే విధానాలు కూడా అమలవుతు న్నాయన్న ఆరోపణలున్నాయి. దీనివల్ల స్థానిక సమాజాలు తమ మనుగడను కాపాడుకోలేక, తమ గొంతును వినిపించలేక పోతున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్ పట్లనే కాదు, మొత్తం ఈశాన్యం పట్ల కేంద్రం మానవీయంగా వ్యవహరించాలె. ఉద్రిక్తతలు రగులుతూ పోతే తర్వాత వాటిని చల్లార్చడం అంత సులభం కాదు.

## మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి. అప్పలనర్సింహరాజుని పరామర్శించిన అవంతీ



భీమునిపట్నం : గత కొంతకాలంగా అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి టిడిపి సీనియర్ నాయకులు ఆర్.ఎస్.డి.పి.అప్పలనర్సింహరాజుని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఆయనతో పాటు పద్మనాభం, మద్ది రాంబాబు సుంకర.గిరిబాబు, కోరాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని సుప్రీంకోర్టు న్యాయవాది జస్టిస్ ఎన్.వి.రమణ కుటుంబ సభ్యులతో శ్రీ స్వామివార్ని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,పిఆర్వో కొండలరావు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందించగా ఈవో త్రినాధరావు,చైర్మెన్ రోహిత్ స్వామివారి ప్రసాదమును స్వామివారి జాపికను అందజేశారు.

## నాతవరానికి వన్నె తెచ్చిన వెంకటరమణ



నాతవరం : నాతవరానికి చెందిన రుత్తల వెంకటరమణ గ్రామానికి మంచి పేరు తెస్తున్నారు. వెంకటరమణ అనకాపల్లి అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. మొదటి సారి జాతీయ అగ్నిమాపక సంస్థ నిర్వహించిన క్రీడల్లో సెటిల్ డబుల్ ఓపెన్ కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించారు. మరలా 2019 సంవత్సరం లక్నోలో రెండవ జాతీయ అగ్నిమాపక సంస్థ నిర్వహించిన సెటిల్ డబుల్ ఓపెన్ కేటగిరిలో కడప అగ్నిమాపక ఎస్సైగా పని చేస్తున్న పి.బసివిరెడ్డితో కలిసి ఈ గోల్డ్ మెడల్ సాధించారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన వెంకటరమణ చదువుపై ఆసక్తితో అగ్నిమాపక శాఖ ఎస్సైగా 2010వ సంవత్సరంలో ఎంపికయ్యా రన్నారు. ప్రస్తుతం అనకాపల్లి అగ్నిమాపక ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. క్రీడలపై ఆసక్తితో విధి నిర్వహణతో పాటు క్రీడల్లో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందటంతో ఆయన్ను నాతవరంకు చెందిన మండల స్థాయి అధికారులు, గ్రామస్థులు, స్నేహితులు అభినందనలు తెలియజేస్తున్నారు.

### విజయసాయిరెడ్డి చేతులు మీదుగా
## కబడ్డీ అప్పారావుకు బహుమతి



పరవాడ: : సిఎం జన్మదిన సందర్భంగా నిర్వహించిన అటలుపోటీల్లో కప్పును కైవసము చేసుకున్న పరవాడ మండలము పెదముషిడివాడ గ్రామానికి చెందిన పల్లాఅప్పారావుకి విజయసాయిరెడ్డి,అదీప్ రాజ్ లుచేతులు మీదగా బహుమతును అందజేసారు. ఈకార్యక్రమంలో విఎమ్ అర్ డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనువాస్ ,వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసు రావు, వంశీకృష్ణశ్రీనువాస్, శరగడం చిన అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### అరకు లోయ గిరిజన సంఘం
## నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

అరకులోయ : గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో పాడేరు ఏజెన్సీలో 1/70 చట్టము పటిష్టంగా అమలు పర్సలని,1/70 నికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లిన రొబ్బసంకర్రావు ను ఏజెన్సీ నుండి బహిష్కరించాలని,చట్టాన్ని ఉల్లంఘించి ఇల్లు నిర్మిస్తున్న గిరిజనేతరులపై ఎల్టీఆర్ కేసులు పెట్టాలని ఈరోజు అరకులో గిరిజన %యాూజ% ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఎన్టీఆర్ గ్రౌండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు జరిగింది.అనంతరం బహిరంగ సభ గిరిజన ఉద్యోగ సంగం నాయకులు శ్రీ.ఈశ్వరరావు గారి ఆధ్వర్యంలో భారీ సభ జరిగింది.ఈకార్యక్రమంలో గిరిజనసంగం రస్త్రనాయకులు కె.సురేంద్ర. గిరిజన జేఏసీ నాయకులు కె.సింహాద్రి.జె.ఆనందరావు.కామేశ్వరరావు.సింహాచలం. కె.రఘునాథ్.అరకు మండల జేఏసీ నాయకులు.పి.బలదేవ్.కె.రామారావు తో బాటు ఉద్యోగ సంగనాయకులు మరియు వందలాది విద్యార్థులు పాల్గొన్నారు

## గర్భం దాల్చిన గిరిజన మైనర్ "బాలిక"
## స్థానిక 'యువకుడే' కారణమని అనుమానం

అనంతగిరి : విశాఖ...ఏజెన్సీ...పాడేరు... జి.మాడుగుల,మండలం నుర్మతిలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చిన విషయం కలకలం రేపింది నర్మదే గ్రామానికి ఈ బాలికల స్థానిక ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్నది ఇదే గ్రామానికి చెందిన ఓ యువకుడు ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు ఈ నేపథ్యంలో రెండు రోజుల నుంచి కడుపులో నొప్పి బాధపడుతూ ఉండడంతో పాఠశాల హెల్త్ వర్కర్ బాలికను పాడేరు,జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్ళింది వైద్య పరీక్షలు నిర్వహించగా విద్యార్థి గర్భం దాల్చినట్లు వెల్లడయింది ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు సదరు యువకుని తల్లిదండ్రులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : త్రయోదశి ప.12.15; అనూరాధ సా.5.31; రా.వ.11.01ల 12.36.

మంగళవారం 24-12-2019

a **మేషం** : రుణం ఏ కొంత అయినా తీర్చగలుగుతారు. సేవా కార్యక్రమాల్లోనూ, భక్తి కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొంటారు. ఎదుటివారిని ఆకట్టుకునే ప్రయత్నంలో సఫలీకృతులవుతారు. కొత్త కొత్త పెట్టుబడుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిత్య, కంది, మినుము, నూనె వ్యాపారస్తులకు దిన దినాభివృద్ధి ఉంటుంది. b **వృషభం** : జీవితంలో చక్కని మలుపు మీకు తెలియకుండానే జరుగుతుంది. పొదుపు ఆవశ్యకతను గురించి తెలుసుకుంటారు. స్త్రీలకు అనురాగ వాత్సల్యాలు పెంపొందుతారు. పాత మిత్రుల కలయిక మళ్ళీ మళ్ళీ జరగటం వల్ల మీలో ఎంతో ఉత్తేజాన్ని చేకూరుస్తుంది. కొత్త కొత్త వ్యాపారాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. c **మిథునం** :ఉన్నట్టుండి మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. విద్యార్థులకు కోపం తారాస్థాయికి చేకూరుతుంది. కంట్రోల్ చేసుకోవడం వల్ల బంధు మిత్రులతో గుర్తింపు లభించగలదు. పండ్ల, పూల, కొబ్బరి వ్యాపారస్తులకు కలిసివచ్చే కాలం. కొన్ని అలవాట్లు మీకు ఎంతో చికాకును కలిగిస్తాయి. d **కర్కాటకం**: ఆర్థిక ఇబ్బంది అంటూ లేకపోయినా పురోభివృద్ధి అంటూ ఏదీ ఉండదు. ప్రయాణాలు మీకు అనుకూలించగలవు. మీరు తెలివైన వ్యక్తులతో జాగ్రత్త వహించండి. మీలో ఆత్మాభిమానం అధికమవుతుంది. ఐరన్, సిమెంట్, కలప, ఇటుక, వ్యాపారస్తులకు ఆశాజనకం. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. e **సింహం**: ముఖ్యులకు బహుమతులు అందజేస్తారు. వస్త్ర, బంగారు, వెండి, లోహ, పీచు వ్యాపారస్తులకు ఆశాజనకం. ప్లీడర్లకు, ప్లీడరు గుమాస్తాలకు చేపట్టిన పనిలో అవరోధాలను ఎదుర్కొంటారు. మీ పెద్దల మూలంగా మీ సమస్యలు జటిలమవుతాయి. మతపరమైన విషయాలు చర్చకు రాగలవు. వైద్యుల సలహా తప్పదు. f **కన్య**: విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. హోటల్, తినుబండారాల వ్యాపారులకు, క్యాటరింగ్ రంగాలవారికి కలిసివచ్చే కాలం. ఉన్నట్టుండి మీలో వేదాంత ధోరణి అధికమవుతుంది. మిమ్మల్ని వేరే వ్యక్తుల కలయిక వల్ల సంతృప్తి కానవస్తుంది. ప్రైవేట్ రంగాల వారు మార్పుల కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. g**తుల**: పెద్దల ఆశీస్సులు మీకు మెండుగా లభిస్తాయి. ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా ఉండదు. మన మనస్సును బట్టి... మనలను బట్టి వుంటుంది. మీలో నిరుత్సాహాన్ని పక్కన పెట్టి ధైర్య సాహసాలతో ముందుకు సాగి జయం పొందండి. ప్రభుత్వ రంగ సంస్థల్లోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. h **వృశ్చికం**: ఏ విషయంలోనూ ఊగిసలాట మంచిది కాదని గమనించండి. విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కానవస్తుంది. ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభదాయకంగా ఉండగలదు. సాంఘిక, సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణం తీర్చాలనే ఆలోచనను క్రియా రూపంలో పెట్టండి. i**ధనుస్సు**: యజమాన్యానికి సంబంధించిన విషయాలలో మీ సలహా ఎంతో సహకరిస్తుంది. ఎలక్ట్రికల్, టెక్నికల్ రంగాలవారికి కలిసివచ్చే కాలం. చిన్నచిన్న ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. గృహంలో మార్పులు, చేర్పులు మీకు అనుకూలిస్తాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. j**మకరం**: తాపీ పనివారికి, చేతి పనివారికి కలిసివచ్చే కాలం. వ్యవసాయ తోటల రంగాలలోని వారికి కలిసివచ్చే కాలం. నిత్యవసర వస్తు స్టాకిస్టులకు, మిర్చి, నూనె వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. దైవ సన్నిధిలో గడపగలుగుతారు. ముఖ్యులకు బహుమతులు అందజేస్తారు. పెద్దల గురించి ఆందోళన చెందుతారు.

# అల్లూరి మ్యూజియం పనులకు శ్రీకారం

- అల్లూరి జన్మస్థలాన్ని అభివృద్ధి చేస్తాం
- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖ సిటీః స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జన్మస్థలాన్ని ఆయన జ్ఞాపకాలను పదిల పరచుకొనే విధంగా అభివ ృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం అల్లూరి జన్మించిన పద్మనాభం మండలం, పాండ్రంగి గ్రామంలో అల్లూరి సీతారామరాజు మ్యూజియం అభివ ృద్ధి పనులకు ఆయన భూమి పూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రూ. 2 కోట్లతో అభివ ృద్ధి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. రూ. 10 లక్షలతో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు, రూ. 9 లక్షలతో మ్యూజియం భవనాన్ని, రూ. 25 లక్షలతో కమ్యూనిటీ భవనాన్ని, రూ. 8 లక్షలతో ప్రవేశ ద్వారాల ఆర్చిలను, రూ. 35 లక్షలతో అంతర్గత రహదారులను నిర్మిస్తున్నట్టు తెలిపారు. మంచినీటి సౌకర్యం కల్పించడానికి రూ. 4 లక్షలు, విద్యుత్ సౌకర్యం కల్పించడానికి రూ. 12 లక్షలు వెచ్చించనున్నట్టు తెలిపారు.ఈ పనులను రాష్ట్ర పర్యాటక అభివ ృద్ధి సంస్థ ద్వారా చేయనున్నట్టు తెలిపారు. అనంతరం ఆయన పాండ్రంగి గ్రామపంచాయతీలో రూ. 35 లక్షలతో చేపట్టిన గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులకు, రూ. 44 లక్షలతో 11 సిసి రోడ్ల నిర్మాణానికి, రూ.62 లక్షలతో చేపట్టిన సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తర్వాత రేవిడి గ్రామపంచాయతీలో రూ. 25 లక్షలతో చేపట్టిన గ్రామ సచివాలయ భవన పనులకు, రూ.26 లక్షలతో 9 సీసీ రోడ్ల నిర్మాణానికి, రూ. 31 లక్షలతో చేపట్టిన సి సి డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## వినియోగదారుల రక్షణ చట్టం గురించి ప్రజల్లో అవగాహన అవసరం

**భా**రతదేశంలో ప్రతీ సంవత్సరం జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని డిసెంబర్ 24న జరుపుకుంటారు. వినియోగదారుల రక్షణ చట్టం 24 డిసెంబర్ 1986న అమల్లోకి తెచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

***వినియోగదారుల రక్షణ చట్టం గురించి..***

వినియోగదారుల రక్షణ చట్టాన్ని వినియోగదారుల హక్కులను సంరక్షించే ఉద్దేశ్యంతో వారి హక్కులను కాపాడటం కోసం శాసనం ద్వారా ఆమోదించారు. ఈ చట్టం వినియోగదారులకు అన్ని రకాల మోసాలు మరియు అవకతవకల నుండి రక్షణను కల్పించి పరిష్కార, నివారణ మార్గాల ద్వారా వారికి నష్టపరిహారం అందించడంలో తోడ్పాటును అందిస్తుంది. ఈ చట్టం వినియోగదారులకు, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా త్వరితగతిన న్యాయాన్ని కల్పిస్తుందని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

మన దేశంలో మొదటి వినియోగదారుల సంఘాన్ని 1949లో మద్రాసులో గాంధేయవాది ఆర్‌ఆర్ దళవాయి స్థాపించారు. దేశంలో వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబరు 24న అమల్లోకి వచ్చినందున ఆ రోజున జాతీయ వినియోగదారుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ముఖ్యంగా వినియోగదారుడు వస్తువుల కొనుగోలులో అన్యాయానికి గురి కాకుండా ఉండటం కొరకు వినియోగ దారుల చట్టం ముఖ్య ఉద్దేశమని న్యాయ నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. వస్తువులు కొనుగోలు చేసే వినియోగదారులు తినే ఆహారం నుంచి వేసుకునే బట్టలు వరకు అన్నీ కల్తీ, నకిలీలతో వినియోగదారుడు మోసపోతూనే ఉన్నాడు. ఇక డబ్బు నష్టపోవడం మాట దేవుడెరుగు... తినే ఆహారంలో కల్తీల వల్ల రోగాల పాలవుతున్నామని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

WANTED
HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, **P.A.** TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR
**DAFFODILS SCHOOL, MADHAVADHARA, VUDA COLONY.**
Mail: daffodilprincipal@gmail.com
Daffodils School for a bright future
CELL: **8096262345**

2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749,

**CHANGE OF NAME**
**I, CHEDUPUVVU ADINARAYANA (Old Name) S/O CHEDHUPUVVU VENKATRAO, Residing at D.NO. 5-82, MALLEPALLI, GANDEPALLI, EAST GODAVARI, AP 533435 changing my name from CHEDUPUVVU ADI-NARAYANA (OLD Name) to CHEDHUPUVVU ADI-NARAYANA RAO (New Name) S/O CHED-HUPUVVU VENKATRAO henceforth I am being called as CHEDHUPUVVU ADINARAYANA RAO (New Name) for all purposes.**

**CHANGE OF NAME**
**I, AKHUATRUZZAM (Old Name) S/O ZAINUDDIN Residing at D.NO. 21-2-14, SUNNAPU VEEDHI, TOWN KOTHA ROAD, VISAKHAPATNAM, AP changing my name from AKHUATRUZZAM (OLD Name) to AKHT ARUZZAMA (New Name) S/O ZAINUDDIN henceforth I am being called as AKHT ARUZZAMA (New Name) for all purposes.**

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT : BHEEMUNIPATNAM**
**O.S.139/2018**
Between :
Smt. Vuppala Uma Devi ...Plaintiff
And
Sri Thadiparthi Venkata Subrahmanya Dayal and others ...Defendants
**SUMMONS**
To,
DEFENDANT No.4 :
Smt. Alluri Renuka Devi,
W/o. Srinivasa Raju,
R/at Flat No.501, Mahalakshmi Estate,
Nizampeta Road, Kukkatpally, Hyderabad.
Please take notice that the above suit filed by the plaintiff against you and other defendants and the above matter is posted to service of summons to you and the case is posted to **20-01-2020** for your appearance before the Hon'ble Court and objections by you if any.
Therefore we are hereby informed you to attend before the Hon'ble Principal Junior Civil Judge Court at Bheemunipatnam on **20-01-2020** at **10:30** A.M by inperson or through your Advocate, failing which the matter will be proceeded ex-parte
(By Orders of the Hon'ble Court)
**P. VENKATESWARA RAO,**
**B.A.RAJU & A. SHARAD KUMAR**
Advocates,
Bheemunipatnam, Visakhapatnam.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

## అనంతగిరి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యస్.కొండలరావు

అనంతగిరి : మండలం లోని లుంగుపర్తి పంచా యతీ లోగల వెలగలపాడు ఎర్ర మెట్టు, వంతెన్నగరువు, నేల పాలెం, మెట్టు వలస, గ్రామాల్లో మంచినీటి ఎద్దడి చాలా ఉందని సమస్య పరిష్క రించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిషత్ అభివ ృద్ధి అధి కారి కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్, కొండలరావు, మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని అలానే ప్రభుత్వం వెంటనే స్పందించి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు

అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో, అనంతగిరి గిరిజన సంఘం నాయకులు జెభీమన్న, జె, సుభారావు ,తదితరులు పాల్గొన్నారు



# మామిడిపల్లిలో మెగా క్రిస్మస్ వేడుకలు



చీడికాడ : సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మండలంలోని మామిడిపల్లి, నల్లబెల్లి గ్రామములో మెగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరి గాయి. డాక్టర్ గొర్లె టైటస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమమునకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ. కిలపర్తి భాస్కర్ రావు క్రిస్మస్ గ్రీటింగ్స్ తెలియజేశారు. ఈ సంద ర్భంగా భాస్కరరావు మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొనే ఏకైక పండుగ క్రిస్మస్ అని తెలియ జేశారు. ప్రస్తుత ప్రభు త్వం అనేకమైన సంక్షేమ పథకాలు క్రైస్తవులకు అందిస్తు న్నామని తెలిపారు. క్రిస్మస్ సందేశాన్ని నోవా నాగేంద్రం ఇచ్చారు. గ్రేసీ టైటస్ మధుర మైన గీతాలను ఆల పించారు. ఈ కార్య క్రమానికి ప్రత్యేక ఆహ్వా నితులుగా కర్రి సత్యం, బూరె బాబు రావు, పూడి సర్కార్. ఎల్ఐసి రమణ. అల్లు సత్యనారాయణ మూర్తి. చందు, ఎస్ కే. సలీం, అల్లు కురుమ నాయుడు, గ్రేస్, టైటస్ ఈ సంద ర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ప్రారంభించారు.

అనంతరం కొంతమంది వితంతువులకు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. వచ్చిన వారందరికీ బొబ్బిలి ఎర్రి నాయుడు, అర్జునమ్మ దంపతులు క్రిస్మస్ విందు ఏర్పాటు చేశారు.

# దిగిరానంటున్న కూరగాయల ధరలు

కోటవురట్ల : కూరగాయలకు జాలి కలగలేదు. జనాలను ఠారెత్తిస్తూ మరింత మండిపోతున్నాయి. కార్తీక మాసం వెళ్లిపోయినా పట్టు వీడక దిగిరానంటున్నాయి. సామాన్యుడి కడుపు మాడ్చి పచ్చడి మెతుకులతో సరిపెట్టుకోమంటున్నాయి. ప్రస్తుతం ఏ నోటా విన్నా కూరగాయల చర్చే సాగుతోంది. రోజంతా కష్టపడినా సంచిలోకి కూరగాయల వచ్చే పరిస్థితి లేదు. ఇక బియ్యం కొనాలంటే అప్పు చేయాల్సిందే. రోజు రోజుకు కూలీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతోంది. ఈ వెయ్యి పట్టుకెళితే కాని ఉల్లితో పాటు కూరగాయలు రావడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడా కూరగాయల పంట లేకపోవడం ఉన్నా సరిగ్గా దిగుబడి రాకపోవడం వల్ల కూరగాయల ధరలకు రెక్కలచ్చాయి. కూరగాయల జోలికి పోకుండా చారన్నం, పచ్చడి మెతుకులతో కూరలను ఊహించుకొని పొట్ట నింపేసుకుంటున్నారు. కూరగాయల ధరలు ఒకదానికొకటి పోటీ పడుతున్నాయి. అన్నిట్లో నేనే రాజంటూ ఉల్లి పైకెక్కి కూర్చుంది. మిగతా కూరగాయలకు దరిదాపుల్లో కూడా లేని స్థాయికి వెళ్లిపోయింది. ప్రస్తుతం ఉల్లి కిలో ధర రూ.100 వరకు ఉంది. ఇక చికెన్ కూడా అదే దారి పట్టింది. కూరగాయలకు పోటీ పడుతూ డ్రెస్డ్ చికెన్ కిలో రూ.200కు వెళ్లింది. కూరగాయలను దుకాణాలలో కొనలేక సంతలకెళితే అక్కడా అవే ధరలు బెంబేలెత్తిస్తున్నాయి.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి



ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న విద్యార్థులు

నర్సీపట్నం : పెండింగ్‌లో ఉన్న 1400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబివిపి ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల కాని కారణంగా అనేక ఇబ్బందు లకు గురవుతున్నామన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం విద్యార్థులకు నిర్లక్ష్యం చేసిన కారణంగా గత ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వానికి విద్యార్థి లోకం సరైన బుద్ధి చెప్పి నూతనంగా ఏర్పాటైన జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనైనా విద్యార్థులకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో నూతనంగా ముఖ్య మంత్రిగా జగన్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొని వచ్చి సుమారు ఆరు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు న్యాయం జరగలేదన్నారు. 1400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశల వారీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమలో ఎస్ఎఫ్‌డి విభాగ్ కన్వీనర్ ఎఎస్-ఎస్.కిరణ్‌కుమార్, యశ్వంత్, శివ, ప్రసాద్, లక్ష్మి పాల్గొన్నారు.

# స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : ఆర్డీవో గోవిందరావు



నర్సీపట్నం : స్పందనలో వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని నర్సీపట్నం ఆర్‌డిఒ ఆర్.గోవిందరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో భాగంగా 27 అర్జీలు వచ్చాయి. ఆర్డీవో వారి సమస్యలను ఆలకించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేటు కళాశాలలలో చదువుచున్న విద్యార్థులకు గత 14 నెలల నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి స్కాలర్‌షిప్‌లు పెండింగులో ఉన్నాయని వాటిని చెల్లించాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రాలను అందజేశారు. అందుకు ఆర్డీవో స్పందిస్తూ సంబంధిత విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు. మాకవరపాలెం కొత్తపాలెం గ్రామ పునరావాస కాలనీ వాసులు ఆన్‌రాక్ కంపెనీకి భూములను తీసుకుని తమకు పట్టాలను మంజూరు చేశారని సదరు భూములు క్రయ విక్రయాలు జరగకుండా 22ఎలో పెట్టారని దాని వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని కాబట్టి తమ వారందరికీ న్యాయం చేయాల్సిందిగా కోరారు. గొలుగొండ మండలం గాదంపాలెం గ్రామానికి చెందిన అప్పన సత్యనారాయణ తాండవ ముంపులో సుమారు 15 ఎకరాలు సాగు భూమి కలిసిపోయిందని ప్రభుత్వం బతుకుతెరువు కొరకు రెండు ఎకరాల భూమిని నాతవరం మండలం గాంధీనగర్‌లో ఇచ్చారని, ఇటీవల ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ నిమిత్తం తన రెండు ఎకరాల భూమిని తీసుకుంటున్నట్లు తెలిపారని కాబట్టి తనకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామానికి చెందిన గాలి శ్రీవల్లి సర్వే నెంబర్ 33లో 774 .4 చదరపు గజాల స్థలం ఉన్నదని ఆన్‌లైన్‌లో సర్వే నెంబర్ తప్పుగా నమోదు చేశారని, తప్పులను సరిదిద్ది తన భూమి తనకు అప్పగించాల్సిగా కోరారు. నక్కపల్లి మండలం రాజయ్యపేట, బుచ్చిరాజు పేట, చందనాడ ,వేంపాడు, అమలాపురం గ్రామాలలో ఏపిఐఐసి ద్వారా వైజాగ్-చెన్నై పేరుతో భూసేకరణ చేస్తున్నారని, డి ఫారం భూములు ఉన్నవారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని భూములు కోల్పోతున్న నిర్వాసితులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి శిరీషారాణి, గృహ నిర్మాణశాఖ, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

### పెండింగ్ స్కాలర్ షిప్
# విడుదల చేయాలి



కాత్రేనికోన : 2018-2019 సంవత్సరాల కు సంబంధించిన స్కాలర్ షిప్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయ్యాలని సోమవారం కాత్రేనికోన లో ఉన్న సిద్ధార్థ డిగ్రీ కాలేజ్,నవచైతన్య జూనియర్ కాలేజ్వి, జయ జూనియర్ కాలేజ్ విద్యార్థులుచే ర్యాలీనిర్వహించారు. పెండింగ్ స్కాలర్ షిప్ విడుదల చెయ్యాలి అని కోరుతూ కాత్రేని కోన గేట్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరుకు ర్యాలీ చెయ్యడం జరిగింది. అనంతరం వినతిపత్రం కాత్రేనికోన తహసీల్దార్ కు అందజేయడం జరిగేంది. ఈ కార్యక్రమంలో నాగరాజు, కొంకి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు

.కోటవురట్ల : మండల కేంద్రమైన కోటవురట్లలో గ్రామ సచివాలయ సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు అన్నారు.

సోమవారం స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో గ్రామ సచివాలయ సిబ్బందితో జరిగిన ప్రత్యేక సమావేశంలో స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒలు హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని పరిస్థితులను ఆకలింపు చేసుకునేందుకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జిల్లా యంత్రాంగం ఆదేశాల మేరకు పని చేయాలని తెలిపారు.

# ఘనంగా శారదామాత జయంతి ఉత్సవాలు

యస్.రాయవరం : రామకృష్ణ పరమహంస ధర్మపత్ని శారదా మాత 165వ జయంతి ఉత్సవాలు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. యలమంచిలి పట్నంలో పాత వీధి రామాలయంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్ ఎస్ ఎఫ్ జిల్లా ధర్మ ప్రచారక్ గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ఆదర్శ మూర్తి స్వామి వివేకానంద అంత ప్రయోజకుడు అయ్యాడంటే రామకృష్ణ పరమహంస, శారదా మాత ఒక మంచి నడువడిక నేర్పి ఆధ్యాత్మిక వేత్తగా తీర్చిదిద్దడమే కారణమని అన్నారు. శారదా మాతను తల్లిగా భావించి ఆమె అవలంబించిన ఆధ్యాత్మిక భావాలను ఆచరిస్తూ క్రమశిక్షణగా పెరగటం వల్ల అందుకే అంతటి వాడు అయ్యారని, అంతేకాకుండా సమాజంలో మార్పు తెచ్చేందుకు, అనేక ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో శారదా మాత మమేకమయ్యే వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ కన్వీనర్ సత్య, అనసూయ, విజయ, మహిళలు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ వారి 71వ ఉచిత నేత్ర వైద్యశిబిరం

యస్.రాయవరం : బ్రాండిక్స్ వారి 71వ ఉచిత కంటి వైద్య శిబిరంలో 750 మంది హాజరుకాగా వారిలో 450 మందికి తనిఖీచేసి, 285 మందికి కంటి అద్దాలు, 60 మందికి మందులు, 35 మందికి కేటారక్టు సర్జరీలు, 5 గురికి ఇతర శస్త్ర చికిత్సలు చేయించామని అన్నారు. మిగిలిన వారికి 72వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగిందని బ్రాండిక్స్ ఇండియా భారతీయ భాగస్వామి దొరస్వామి తెలిపారు.

# పౌరసత్వ సవరణ చట్టంతో ప్రయోజనం

కోటవురట్ల : పౌర సత్వ సవరణ చట్టం దేశ భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నగిశెట్టి గంగబాబు అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ దేశాన్ని అగ్ర పథకంలో నడిపిస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ బిల్లు ఆమోదం ఇలా ఎన్నో సంచలన నిర్ణయాలతో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. బిజెపిని గ్రామస్థాయిలో పటిష్టపరచాలని, ఇందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# కాలుష్యంపై కలెక్టర్‌కు మాజీ జెడ్పీటీసీ బొద్దపు ఫిర్యాదు



పరవాడ : పరవాడ మండలము ఈదులపాక బోనంగి పరిదిలో గల బొద్దపువాని పాలెం గ్రామప్రజలుచుట్టప్రకల కంపెనీలు వల్ల కాలుష్యంతో తీవ్రఇబ్బందులు పడతున్నారనీ మాజీ జడ్పిటిసి సభ్యురాలు బొద్దపురమణమ్మ మరియు బీజేపీ ి రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొద్దపు వెంకటరమణ సోమవారము స్పందన కార్య క్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బొద్దపువనిత, వరలక్ష్మి, లత, సరిత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### 2003-2004 ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల
# అపూర్వ కలయిక

యస్.రాయవరం : విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తల్లి దండ్రులు, గురువులను, జన్మనిచ్చిన ఊరును మరచి పోకూడదని 2003-04 పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణే మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేశా యన్నారు. 3 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా చర్చించి అందరం ఒక దగ్గర కలవడం ఆనందంగా ఉందని కూచిమంచి శ్రీనివాస్ అన్నారు. తదుపరి పూర్వ స్మృతులను నెమరువేసుకున్నారు. మొత్తం 150 మంది విద్యార్థులకు గాను దాదాపుగా 100 మంది వరకూ అందరూ హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరిం చాయి. తదుపరి వాసు ట్యూషన్ మాష్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తాను 4 గురు విద్యార్థులను ప్రతీ సంవత్సరం చదివిస్తున్నానని అయితే ఈ సంవత్సరం ఆర్థిక పరిస్థితి బాగోనందున ఒక విద్యార్థిని చదివించ లేకపోతున్నాని తెలియపరచడంతో స్నేహితులు అందరూ కలిసి విద్యార్థి పాఠశాల ఫీజు నిమిత్తం సుమారు 5000 వేల రూపాయలు అందజేశారు. అనంతరం స్నేహితులందరూ కలిసి చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సమ్మేళనంలో దాసరి శ్రీనివాస్, ప్రకాష్, అత్తిలి, రాంబాబు, తులసిరామ్, కాశీ, సూరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల హక్కుల రక్షణకై జరుగు
# దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలి




అచ్యుతాపురం : కార్మికుల హక్కుల రక్షణకై జనవరి 8 న జరుగు దేశవ్యాప్త సమ్మెలో సెజ్ లో గల కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము పిలుపునిచ్చారు. సోమ వారం సెజ్ లో గల కార్మికులతో ఆయన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయానికి భూమి పూజ



కొయ్యూరు : మండలంలో బకులూరు గ్రామంలో సచి వాలయానికి భూమి పూజ నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బడుగు రమేష్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న దిశ పేరుతో చట్టం అమలు చేయటం చాలా శుభపరిణామమన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా, మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన, చట్టాలు అమలు చేయడంలో గత పాలకులు విఫలమయ్యారన్నారు నిరు ద్యోగ యువతకు సచి వాలయంలో ఉపాధి కల్పించి మరియు అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, మనమంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించా లన్నారు. సచివాలయాలు వల్ల ఆఫీసుల చుట్టూ తిరగకుండా, అన్ని పనులు ఒకే చోట ఉండే విధంగా సచివాలయం ఏర్పాటు చేయడం చాలా శుభపరిణామమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లిబాబులు, అప్పన్న వెంకటరమణ, గాడి అచ్చి రాజు తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్రానికి విశాఖను

# పరిపాలనా రాజధానిగా ప్రకటించడం హర్షనీయం



భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖపట్నం ను పరిపాలనా రాజధానిగా ప్రకటించడం హర్షనీయమనీ దళిత కులాల సంక్షేమ సంఘం జిల్లా (డికెఎస్ఎస్) అధ్యక్షుడు పతివాడ రాంబాబు తెలిపారు. దళిత కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా ప్రకటించడం దళిత సంఘాలు హర్షిస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో వెనుకబడి ఉండడం వలన వలసలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అందు వలన రాజధాని ఆవశ్యకత ఉందని చెప్పారు. ఈ యొక్క రాజధాని విషయంలో ప్రభుత్వం పేదప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి దొరికి ఆర్థికాభివృద్ధికి తోడ్పడే విధంగా రాజధాని ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డికెఎస్ ఎస్.జిల్లా కార్యదర్శి ఈర్ల ఈశ్వర్రావు, నియోజకవర్గ అధ్య క్షుడు ఎస్. సత్తిరాజు, డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ శంకర్, ప్రముఖ న్యాయవాది గంధవరపు క ష్ణ, భీమిలి మండల వైకాపా అధ్యక్షుడు పందిరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నీటిని పొదుపుగా వాడాలి



అచ్యుతాపురం : భవిష్యత్ లో నీటి సమస్య రాకుండ ఉండాలంటే నీటిని పొదుపుగా వాడాలని పూడిమడక వైసిపి యూత్ లీడర్ సూరాడ ధనరాజు అన్నారు. సోమవారం మండలంలో పూడిమడక గ్రామంలో ఏషియన్ పెయింట్స్ సహ కారంతో డాన్ బాస్కో సంస్థ ఆధ్వర్యంలో నీటిని రక్షిద్దాం భవిష్యత్‌ను కాపాడు కుందాం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో సంస్థ ప్రతినిధి కుమార్, రాంబాబు ప్రధానో పాధ్యాయులు మురళిమోహన్, వాసుపల్లి అప్పలరాజు, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిడారి సర్వేశ్వరరావు లాంటి వ్యక్తిని కన్న గౌరమ్మ ఎంతో ఆదర్శవంతురాలు

### ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మాజీ మంత్రివర్యులు, కొణతాల రామకృష్ణ



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, కీర్తిశేషులు అరకు వేలి ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు గారి తల్లి పెద్దకర్మ సందర్భంగా పాడేరు లో ఉన్న కేసర్ ఘాట్ వద్ద కీర్తిశేషులు కిడారి గౌరమ్మ చిత్రపటానికి నివాళులర్పించి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కుటుంబానికి పరామర్శించి ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొణతాల రామకృష్ణ ,మణికుమారి, పాడేరు ఎమ్మెల్యే కొత్తపల్లి భాగ్యలక్ష్మి మాజీ ఎమ్మె ల్యేలు వంగలపూడి అనిత, కే ఎస్ ఎం రాజు, పీలా గోవింద సత్య నారాయణ, రామానాయుడు, గిడ్డి ఈశ్వరి, జె కుమ్మరి బాబు, శోభా హైమా వతి దేవి, పార్టీ నాయకులు దొర సుబ్బా రావు, సియ్యారి దొన్నుదొర విజయ లక్ష్మి, పోతుల విజయ కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రివర్యులు కిడారి శ్రావణ్ కుమార్ కుటుంబానికి ఓదార్చారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ స్వర్గీయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు వారి తల్లి గౌరమ్మ ఏ లోకంలో ఉన్న వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కొంతసేపు మౌనం పాటించారు మీరు ధైర్యంగా ఉండాలని నాయకులు భరోసా ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నర్సీపట్నం : గొలుగొండ మండలం చీడిగుమ్మల పంచాయతీ ఎర్రవరంకు చెందిన ఒమ్మి కిశోర్‌కు వినికిడి, మూగ ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద విడుదలైన రూ.5.20లక్షలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీడిగుమ్మల వైసిపి నాయకులు సుర్ల గిరిబాబు, ఎర్రవరం పార్టీ నాయకులు సర్వసిద్ధి శ్రీరామ్, పట్నాల రాజబాబు, సియాద్రి చిరంజీవి, మొల్లేటి చిరంజీవి పాల్గొన్నారు.

# అడ్డూరులో ఘనంగా గౌరీ గ్రామీణ సేవా సంఘం వన సమారాధన

- హాజరైన అనకాపల్లి, ఎంపీ భీశెట్టి సత్యవతి
- ఎమ్మెల్యే గణబాబు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు
- గౌరీయుల అభివృద్ధి, ఉన్నతికి కృషి
- ప్రజా ప్రతినిధుల ఉద్ఘాటన, భారీగా హాజరైన గవర కులస్తులు



గౌరీయుల వన సమారాధనలో మాట్లాడుతున్న ఎంపీ వెంకట సత్యవతి



గ్రామీణ గవర కులస్తుల వన సమారాధన ప్రారంభిస్తున్న విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పతకంశెట్టి గణబాబు

చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామంలో గౌరీ గ్రామీణ సేవా సంఘం నిర్వహించిన వన సమారాధన ఘనంగా జరిగింది. స్థానిక నాయకులు శరగడం సిమ్మినాయుడు, ప్రముఖ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్, ఆడారి జగన్నాధరావు, ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో జరిగి ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, కాండ్రేగుల విష్ణుమూర్తి దంపతులు, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పతకంశెట్టి గణబాబు, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, వైసీపీ రూరల్ జిల్లా అధ్యక్షులు శరగడం చిన అప్పలనాయుడు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర జాతీయుల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామాల వారీగా గౌరీ సంఘం కమిటీలను ఏర్పాటు చేశారు. కాగా వన సమారాధనలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు దాడి గంగరాజు, బొడ్డేడ సూర్యనారాయణ, కనిశెట్టి మత్స్యరాజు, పెంటకోట అప్పలనాయుడు, శరగడం శివకుమార్, దొడ్డి సత్యనారాయణ, ఆడారి ధనలక్ష్మి, దొడ్డి కిశోర్, శరగడం శ్రీనివాసరావు, దొడ్డి హనుమంతరావు, డి.వి.ఎం.నాయుడు, బొడ్డేడ నాగ గంగాధర్, దాడి సూర్యనారాయణ, తనకల జగన్, సూరిశెట్టి నాగదుర్గ గోవింద, ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పిఇటి టీచర్‌కి ఘనసన్మానం



పరవాడ : పరవాడ మండలము రావాడ పంచాయతీ శివారు ధర్మారాయుడుపేట జడ్పీ హైస్కూల్ పిఇటి టీచర్ కె.శ్రీ దేవి కి సన్మానము చేశారు. ఈహై స్కూల్ లో పది సంవత్సరాలు పని చేసి ముత్యాలంపాలెం బదిలీ అయ్యారు.ఈ సన్మాన కార్యక్రమం లో కావలి రామ స్వామి నాయుడు,వి య్యపు చిన్నా, మోటూరు సన్యాసి నాయుడు, కావలి అప్పల రాజు, కోన రామారావు, కావలి వాసు, కొలగాని సాంబ, పులి మంతులు అప్పలరాజు, ప్రధానో పాధ్యాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్వతకు నాటా ఆహ్వానం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తి పాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ ను రత్నగిరి కొండపై ఆదివారం నాటా సంఘ ప్రతినిధులు కలసి ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో జూన్ 26 నుండి 28 వరకు జరుగుతున్న నాటా సభలకు విచ్చేయవలసినదిగా కోరుచూ ఆహ్వాన పత్రికను అంద జేశారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలో సంఘ అధ్యక్షుడు గోసల.రాఘవ రెడ్డి,కార్యదర్శి ఆళ్ల రామిరెడ్డి, కోశాధికారి గంధ్ర.నారాయణ రెడ్డి ఉన్నారు. వీరికి దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్, పిఆర్వో కొండలరావు ఘన స్వాగతం పలికారు.

వీరు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## స్థానిక ఎన్నికలకు

# నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి : అవంతీ



భీమునిపట్నం: భీమిలి అవంతీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆనందపురం మండల నాయకులతో సమీక్ష సమావేశం మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు (అవంతి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ స్థానిక ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. స్థానిక సమస్యలపై దృష్టి సాధించాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ కూడా నవరత్నాల పథకాలు అందుతున్నాయో లేదో ప్రతి పేదవాని ఇంటికి వెళ్ళి అడిగి తెలుసుకోమని చెప్పారు. ప్రతి ఒక్కరికి కూడా పథకాలు అందేలా చూడాలని చెప్పారు. స్థానిక ఎన్నికలకు వై.యస్.ఆర్.సి.పి పార్టీ జెండా ఎగురవేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద పురం మండల నాయకులు, పాల్గొన్నారు.

## అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో

# మినీ క్రిస్మస్ వేడుకలు

భీమునిపట్నం: తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలలో మినీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. లైనప్ జూదా గ్లోరియస్ చర్చి ఫాదర్ రమేష్ పాల్గొని క్రీస్తు యొక్క జీవిత చరిత్రను వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎన్.వి.గణేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సర్వమత సమనత్వాన్ని సోదర భావంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల జనరల్ సేకరెట్రీ డాక్టర్ ఎం ప్రియాంక, డైరెక్టర్లు చంద్ర శేఖర్, ఎస్.రాఘవరావు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ గోకులాల బిల్లులు కోసం

# రైతులు ఎదురు చూపులు

గొలుగొండ : మినీ గోకులాల నిర్మాణాలు పూర్తి చేసిన రైతులు బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. మండలంలో 90 గోకులాలను గతంలో మంజూరు చేశారు. కాగా వీటిలో గొలుగొండ, చీడిగుమ్మల, కొత్తఎల్లవరం, పాకలపాడు, చోద్యం, కేడిపేట గ్రామాల్లో 20 మంది రైతులు ఈ షెడ్లు నిర్మాణాలు పూర్తి చేశారు. దీంతో ప్రస్తుతం వీరంతా బిల్లుల కోసం ఎదురు చూస్తు న్నారు. ఈ అంశాన్ని పశువైద్యాధికారి లోకుల రమేష్ వద్ద ప్రస్తా వించగా, మినీ గోకులాలు షెడ్లు పూర్తి చేసిన రైతుల వివరాలు ఆన్‌లైన్ చేశామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే వారి వారి ఖాతాల్లో జమ చేస్తామని వివరించారు.

# నిరుపేదలకు ఆహారపొట్లాలు,పండ్లు పంపిణీ



భీమునిపట్నం: స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజపులోవదరి గుండయ్యపాలెం మార్కెట్ యార్డు వద్ద ఉన్న100 మంది నిరు పేదలకు ఆహార పొట్లాలు పండ్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామమూర్తి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడం లో లభించిన సంతోషం ఇక దేనిలో కూడ లభించ దని అన్నారు. ప్రతీ ఒక్కరూ పేదల కోసం ఇతోధికంగా సేవ చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో కలిగొట్ల భానోజీరావు భాబ్జీ ,శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జివిఎంసి విద్యార్థులకు భిన్నత్వంలో ఏకత్వంపై అవగాహన



అక్కయ్యపాలెం : శ్రీ సాయి సరిగమప దైవాలయం కార్యక్రమాలలో భాగంగా జి.వి.ఎం.సీ.ప్రాధమిక పాఠశాల అక్కయ్యపాలెం, ఏన్ జీ జీ ఓ ఎస్ కాలనీ నందు విద్యార్థులకు మతాసామరస్యం...భిన్నత్వంతో ఏకత్వం... భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గొప్పతనాన్ని సవివరంగా వివరించటం జరిగిందని శ్రీ సాయి సరిగమప వ్యవస్థాప అధ్యక్షురాలు హర్ష వల్లి తెలియజేసారు. కార్యక్రమంలో భాగంగా క్రిస్మస్ శుభాకాంక్షలు విద్యార్థులకు మనసారా తెలుపుతూ... క్రిస్మస్ ట్రీ ని అందం గా డెకరెట్ చేసి ....క్రిస్మస్ సెలబ్రేషన్ని నిర్వహించడం జరిగింది.. సెంటాక్లాస్ చేతుల మీదుగా సుమారు 140 మంది విధ్యార్ధనీ విధ్యార్థులకు.ఇటీవల శ్రీయ మార్కెటింగ్స్ వారు అందించిన .పేడ్స్...బిస్కెట్లు..పుస్తకాలు..స్మాల్ గిఫ్ట్...ని అందించటం జరిగింది.కార్యక్రమంలో శ్రీశ్రీ సాయి సరిగమప కుటుంబ సభ్యులు అక్కునాయుడు, చంద్రశేఖర రావు.గోరీ శంకర రావు.రమాదేవి...ప్రధాన ఉపాద్యాయులు దుర్గా ప్రసాద్.

ఇతర ఉపాద్యాయ సిబ్బంది. అధిక సంఖ్యలో విధ్యార్థులు పాలొన్నారు. కార్యక్రమ నిర్వహణకు అనుమతిని ఇచ్చిన ప్రధాన ఉపాద్యాయులు దుర్గా ప్రసాద్‌కు హృదయ పూర్వక ధన్యవాదములు మనసారా తెలుపుతూన్నామని శ్రీ సాయి సరిగమప వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్ష వల్లి తెలియజేసారు.

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

యస్. రాయవరం : కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠ వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది.

ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.



కడప శివారులోని రాయచోటి రైల్వే గేటు వద్ద రూ.82 కోట్లతో నిర్మించిన హై లెవల్ రైల్వే వంతెనను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. యాభై ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న రైల్వే వంతెన నేటికి ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, మంత్రులు, ఎంపీలు, అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసం.. త్యాగాలకు సిద్ధం..

యస్. రాయవరం : పిల్లల మంచి భవిష్యత్తు కోసం.. త్యాగాలకు సిద్ధపడతామని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అమలుకు కృషి చేస్తామని చెప్పారు. మండలంలోని ఉద్ధండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం జరిగింది. తల్లిదండ్రులంతా పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారి సహకారాన్ని అందించడంతోపాటు త్యాగాలకు కూడా సిద్ధమని ప్రమాణం చేశారు. ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఈ విద్యా సంవత్సరం మారిన 10వ తరగతి ప్రశ్నా పత్రాలు గురించి, అంతర్గత మూల్యాకనం ద్వారా వచ్చే 20 మార్కులను, బిట్ పేపర్‌ను తొలగించడం గురించి తల్లిదండ్రులకు పూర్తిగా అవగాహన కలిగించారు. మంచి ఫలితాల సాధనకు, విద్యార్థులకు రాత్రి సమయంలో ఇళ్లలో ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని, అందుకు అందరూ పిల్లలు చదువుకునే సమయంలో రాత్రి 7 నుండి 10 గంటల వరకు టివిలు పూర్తిగా కట్టేయాలని, వారికి సెల్ ఫోన్‌లు అందుబాటులో ఉంచరాదని, పిల్లలను ప్రతిరోజూ గమనించాలని కోరారు. ఇప్పటికే విద్యార్థులను ఉపాధ్యాయులకు దత్తత ఇచ్చి, 100 రోజు కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని, స్టడీ సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులకు ప్రతిరోజూ సాయంకాలం సమయంలో అల్పాహారం అందించడానికి తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ కమిటీ చైర్మన్ పొడగట్ల సురేష్, వైస్ చైర్మన్ బీదా దేవి, ఉపాధ్యాయులు మారుతీబాయి, నరసింహరాజు, సూర్యవిష్ణమ్మ, ఏసుదేవుడు, రమేష్ బాబు, ఉమాదేవి పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు శిక్షణ

మాకవరపాలెం : గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌బిఎస్ఎస్.రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మాకవరపాలెం బిసి కాలనీలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జనవరి 2 నుంచి రెండో విడత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. యువతలో నైపుణ్యాలను బట్టి అవసరమైన వివిధ కోర్సులలో శిక్షణ ఇస్తామని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ 57, ప్లంబర్ జనరల్ 69, అసిస్టెంట్ సర్వేయర్ కోర్సులలో నిపుణులైన వారితో 59 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించి నైపుణ్యాభివృద్ధి సంస్థ జారీ చేసిన సర్టిఫికేట్లు అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి చెందిన వారైనా ఈ తరగతులకు హాజరు కావచ్చునన్నారు. మధ్యాహ్న భోజన సదుపాయం ఉంటుందనా&ఆనరు. ఆసక్తి గల వారు 9394885164, 8333849420 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు కృషి

### ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం : ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే దిశగా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ సూచించారు. స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సచివాలయ ఉద్యోగుల్లో వార్డు, గ్రామ డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లకు శిక్షణ నిర్వహించారు. దీనికి జిల్లాలోని అచ్యుతాపురం, రాంబిల్లి, యలమంచిలి, కొయ్యూరు, జికెవీధి, చింతపల్లి, వి.మాడుగుల మండలాలకు ఒక్క రోజు శిక్షణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిందో, ఆ లక్ష్యాలను చేరుకునేందుకు అందరూ కృషి చేయాలన్నారు. సచివాలయాల్లో ప్రజలకు అందించే సేవలు ఎన్ని, ఏంటేంటనే విషయాలను మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. దినసరి విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. మీ సేవ ద్వారా అందించే సేవలతో పాటు మొత్తం 530 రకాల సేవలను సచివాలయాల ద్వారా అందించాల్సి ఉందని, వీటిని ఆయా వెబ్‌సైట్‌లో నమోదు చేసే విషయమై కంప్యూటర్‌ల ద్వారా కూడా శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు సత్తిరాజు, నాయుడు, దుర్గాప్రసాద్, శ్రీనివాసరావు, హుస్సేన్, మూర్తి పాల్గొన్నారు.



మాజి భారత ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు వర్ధంతి సందర్భంగా పులా మాలలు వేసి నివాళులు ఆర్పిస్తున్న వి.ఎం.అర్. డి.ఏ.చైర్మన్ ద్రోణంరాజు. శ్రీనివాస్, తదితరులు ,



శ్రీ పాలవలస.విక్రాంత్ DCCB ఛైర్మెన్ & కార్యవర్గ సభ్యులు పదవి స్వీకార కార్యక్రమానికి లో పాల్గొన్న జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు,కేంద్ర మాజీ మంత్రి డా,,కిల్లి.కృపారాణి ,డా,కిల్లి.రామ్మోహనరావు తదితరులు

# స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు

పెద్దాపురం : సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. వీటిలో ఆక్రమించుకున్న స్థలాన్ని తిరిగి ఇప్పించవలసినదిగా ఒకటి పట్టాదార్ పాస్ పుస్తకం గురించి ఒకటి పట్టాదారు పాసు పుస్తకాల ఆన్లైన్లో లో నమోదు చేయవలసిందిగా ఒకటి గ్రామ పంచాయతీ కార్యాలయం భవన సమస్యను పరిష్కరించమని ఒకటి, ఒంటరి మహిళ పింఛన్ కొరకు ఒకటి అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.

# జి.కోడూరులో నీటి కష్టాలు

మాకవరపాలెం : రెండు నెలలుగా జి.కోడూరులో శుద్ధి తాగునీటి పథకం పని చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మోటారు మరమ్మత్తులకు గురి కావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రెండు రూపాయలకే ఇరవై లీటర్ల శుద్ధి జలాలను అందించేందుకు ప్రభుత్వం సుమారు ఏడు లక్షల రూపాయలతో ఈ పథకాన్ని ఏర్పాటు చేసింది. అయితే నిర్వహణను పట్టించుకోకపోవడం వల్ల తామంతా అవస్థలు పడుతున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# మనబడి నాడు - నేడు రాబోయే విద్యాసంవత్సరం ప్రారంభం

### జిల్లా జాయింట్ కలెక్టర్ శివశంకర్

విశాఖ సిటీః జిల్లాలో మొదటి దశలో 1160 పాఠశాలలలో చేపట్టిన ' మనబడి నాడు - నేడు' పనులను రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలాగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శంకర్ తెలిపారు.

సోమవారం వుడా చిల్డ్రన్స్ ఎరీనా లో ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ నెలాఖరులోగా తల్లిదండ్రుల కమిటీల కు శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించాలని తెలిపారు. ఈ కమిటీలకు విధి, విధానాలపై తగిన అవగాహన కల్పించాలని తెలిపారు. జనవరి 10 వ తేదీ లోగా ఎస్టిమేట్ లు తయారు చేయాలని తెలిపారు.

జిల్లాలోని 43 మండలాలలో 5 ఇంజనీరింగ్ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీలు - పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమం, ఏపిఈడబ్ల్యూఐడిసి, ఎస్ ఎస్ ఏ, పిహెచ్ ఎంఈడి సంస్థలు - ఈ పనులను చేస్తాయని తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితిలో పనులను నాణ్యతా ప్రమాణాల మేరకు పూర్తిచేయాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించాలని, నీటి వసతుల వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, వసతి గృహాలలో విద్యార్థులు దుస్తులు ఆర వేసుకోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లింగేశ్వర రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ అదనపు పథక సంచాలకులు మల్లికార్జున్ రెడ్డి, 130 మంది అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ 2020లో విశాఖను నెం.1 స్థానంలో నిలుపుతాం

### జోన్-4 కమిషనర్ పి. సింహాచలం




విశాఖ సిటీః స్వచ్ఛ సర్వేక్షణ్ 2020లో భాగంగా విశాఖ నగరాన్ని నెం. 1 స్థానంలో నిలబెట్టేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని జోన్-4 కమిషనర్ పి. సింహాచలం తెలియజేశారు. సోమవారం నగర పాలక సంస్థ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా 39వ వార్డు మాధవధారలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2020పై ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నివాస వ్యర్థాలను జివిఎంసికి సంబంధించిన తడి, పొడి చెత్తగా వేరుచేసి డస్ట్‌బిన్‌లలో వేయాలని కోరారు. అనంతరం పలు వీధులలో స్వచ్ఛ సర్వేక్షణపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి పైడి కృష్ణారావు, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ రెయ్యి వెంకట రమణ, పి. శ్రీనివాసరావు, పైడి ప్రతాప్ మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక పరివర్తన

ఎస్.రాయవరం: మానసిక ప్రశాంతత పొందేందుకు ఖైదీలకు యోగా వంటివి నేర్పడం ద్వారా వారిలో పరివర్తన వస్తోందని రాష్ట్ర హోంశాఖ మంత్రి మేకపాటి సుచరిత అన్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులకే చాలామంది జైళ్లలో శిక్షలు అనుభవిస్తున్నారన్నారు. ఆమె కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## ఆ ఖాతాల వివరాలు ఇవ్వలేం

ఎస్.రాయవరం: స్విస్ బ్యాంకుల్లో నల్లధనం దాచుకున్న భారతీయుల ఖాతాల వివరాలు వెల్లడి చేయలేనమని కేంద్ర ఆర్థికశాఖ తేల్చి చెప్పింది. సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆర్థికమంత్రిత్వ శాఖ ఇలా స్పష్టం చేసింది. భారత్, స్విట్జర్లాండ్ మధ్య ఉన్న ఒప్పందాల మేరకు ఈ వివరాలను అందించలేమని తెలిపింది.

## వన్డేల్లో 'కింగ్'.. ఈ దశాబ్దం భారత్‌దే!

ముంబై: వన్డే క్రికెట్లో గత దశాబ్దకాలంలో భారత్ సక్సెస్ రేటు గణనీయంగా పెరిగింది. ఆదివారం కటక్ వేదికగా వెస్టిండీస్‌తో ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో గెలుపుతో టీమ్ఇండియా 50 ఓవర్ల ఫార్మాట్‌లో 157వ విజయాన్ని నమోదు చేసింది. అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న జట్టు ఆల్‌రౌండ్ ప్రదర్శనతో వరల్డ్‌కప్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. స్వదేశం, విదేశంలో నిలకడగా రాణిస్తున్న భారత్ గత పదేళ్లలో ఏ జట్టుకు సాధ్యంకాని రీతిలో ఆధిపత్యం ప్రదర్శించింది. 2010 నుంచి 2019 మధ్య అత్యధిక విజయాలు సాధించిన టీమ్‌గా నిలిచింది. గడచిన పదేండ్లలో 249 వన్డేలు ఆడిన భారత్ ఏకంగా 157 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. 79 మ్యాచ్‌ల్లో ఓటమిని ఎదుర్కొన్న టీమ్ఇండియా 6 మ్యాచ్‌లను టైగా ముగించగా ఏడింటిలో ఫలితం తేలలేదు.

గెలుపు ఓటమి శాతంలో అన్నిజట్ల కన్నా అద్భుత ట్రాక్ రికార్డును నెలకొల్పింది. అత్యధిక విజయాలతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో నిలిచింది.

విరాట్ కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సొంతగడ్డపై భారత్ తిరుగులేని ఆధిపత్యంతో దూసుకెళ్తోంది. ఆతిథ్య జట్టుపై ఏ అగ్రశ్రేణి జట్టు కూడా సిరీస్‌ను గెలువలేకపోయాయి. 2010-2019 మధ్య భారత్ ఏకంగా అత్యధికంగా 35 వన్డే సిరీస్‌లను కైవసం చేసుకుంది. 32 సిరీస్ విజయాలతో ఇంగ్లాండ్ రెండో స్థానంలో నిలువగా.. ఆస్ట్రేలియా 30 సిరీస్ లు గెలిచి జాబితాలో మూడో ర్యాంకు దక్కించుకుంది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం :భీమిలి నియోజకవర్గంలో పద్మనాభ మండలం పాండ్రంగి గ్రామంలో 2 కోట్ల రూపాయలతో అల్లూరి సీతారామరాజు జన్మస్థలం వద్ద పర్యాటక వసతుల అభివృద్ధి పనులకు కోటి రూపాయలతో గ్రామ సచివాలయానికి అభివృద్ధి పనులకు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేసారు.

## గీతం వర్సిటీతో బయోవేలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ ఒప్పందం



సాగర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్‌జోన్‌లో గల బయోవేలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ (బివిఐసి) బయోటెక్నాలజీ రంగంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి సోమవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ బయోవేలీ ఇంక్యుబేషన్ కౌన్సిల్ డైరక్టర్ మరియు సిఇఒ అమిత్‌శ్రీవాత్సవ ఒప్పంద పత్రాల పై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంలో భాగంగా పోషక ఆహర నిర్వహణపై ఎక్జిక్యూటివ్ కోర్సును గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. అలాగే సర్క్యులర్ న్యూట్రేషన్ పై బయోవేలీ ఇంక్యుబేసన్ కౌన్సిల్‌తో కలిసి ప్రత్యేక గంధ్రాన్ని ప్రచురించాలని నిర్ణయించారు.

వీటితో పాటు బయోటెక్నాలజీ, న్యూట్రా స్యూటికల్స్, ల్యాబ్‌మీట్స్, యాంటీఏజింగ్ బయో ఉత్పత్తులపై సంయుక్త పరిశోధనలు నిర్వహించనున్నారు. 2020 సంత్సరం జూన్ నెలలో నిర్వహించే ప్రపంచ సదస్సు పరస్పర సహకారంతో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ బయోటెక్నాలజీ రంగంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్వహిస్తోందని, డిఎస్‌టి, డిబిటి, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వశాఖల సహకారంతో జరుగుతున్న అధ్యయనాలును వివరించారు.

ఈ కార్యక్రమంలో గీతం రిసెర్చి డైరక్టర్ ప్రొఫెసర్ రాజాపప్పు, ప్రొఫెసర్ గంటా సుబ్బారావు, డాక్టర్ క్రిష్ తదితరులు పాల్గొన్నారు.

### బిజేపి భీమిలి అర్బన్ మండల డివిజన్ అధ్యక్షునిగా సత్తరవు వాయునందన రావు

భీమునిపట్నం : బిజేపి భీమిలి అర్బన్ మండల డివిజన్ అధ్యక్షుడు సత్తరవు.వాయునందన రావు నియమితులు అయ్యారు. నియామక పత్రాన్ని విశాఖ నగర కార్యదర్శి వి. శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం అంకిత భావంతో పార్టీకి కట్టుబడి ఉంటానని భీమిలిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చదవండి
చదివించండి
విజయభాను

## విశాఖ ఉత్సవ్ ముఖ్యమంత్రితో ప్రారంభం

### పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం: ఈనెల 28వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖ ఉత్సవ్ ప్రారంభిస్తారని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. ప్రభుత్వ సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నగరాభివృద్ధి శాఖ మంత్రిబొత్స సత్యనారాయణతో కలిసి పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29వ తేదీన జరిగే ముగింపు ఉత్సవానికి గౌరవ రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ విచ్చేస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్థానిక ప్రజలు మీడియా వారు ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈనెల 28, 29 తేదీలలో రామకృష్ణ బీచ్, వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తు న్నామన్నారు. అదే రోజు ముఖ్య మంత్రి రూ. 300 కోట్లతో చేపట్టే వి.ఎం. ఆర్. డి. ఎ., జీవీఎంసీ లకు చెందిన అనేక అభివృద్ధి పథకాలకు శంకుస్థాపనలు చేస్తా రన్నారు. కైలాసగిరి పైన వియం ఆర్ డిఏ అభివృద్ధి పనులకు, వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లో జీవీఎంసీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. అనంతరం రామకృష్ణ బీచ్ లో జరిగే విశాఖ ఉత్సవ్ ప్రారంభిస్తారని తెలిపారు.

విశాఖ ఉత్సవ్ ప్రముఖ సినీ హీరోలు వెంకటేష్, రవితేజ, సంగీత దర్శకులు తమన్, దేవి శ్రీ ప్రసాద్ ప్రదర్శనలలో పాల్గొంటారన్నారు. టీవీ యాంకర్లు సుమ కనకాల, శిల్పా చక్రవర్తి, భార్గవ్ కార్యక్రమాలను నడిపిస్తారు అన్నారు. అదే సమయంలో స్థానిక కళాకారులకు ప్రదర్శించే నృత్య నాటక కళారూపాలను వైయస్సార్ సెంట్రల్ పార్క్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్కడే రెండు రోజులపాటు ఫ్లవర్ షో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు సా. 6-00 గం.ల నుండి రాత్రి గం.11-00 ల వరకు కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ యం.వివి సత్యనారాయణ, శాసన సభ్యులు గుడివాడ అమరనాథ్, ఏ.అదీప్ రాజ్ , టి.నాగిరెడ్డి, కలెక్టర్ వినయ్ చంద్ జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, జాయింట్ కలెక్టర్ ఎల్ శివ శంకర్,వియమ్ ఆర్ డిఎ కమిషనర్ పి.కోటేశ్వరరావు, డిఆర్వో ఎమ్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## విఎంఆర్డిఏ గ్రీవెన్స్‌కు 8 వినతులు

### వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలి

### ఇంజినీర్లు పనివారీగా ప్రగతి నివేదికలివ్వాలి

### విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

సిరిపురం: ప్రతి సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్‌కు ఈ సోమవారం 8 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను విఎంఆర్డిఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తులలో 2 అలాట్మెంట్కు , 3 దరఖాస్తులు ఎస్టేట్ విభగానికి, 3 ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి. ఈ దరఖాస్తులను ఆయా విభాగధికారులైన సెక్రెటరీ ఏ. శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ లకు దరఖాస్తులను అందజేసి పరిశీలించి వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు ఆదేశించారు. గత స్పందన దరఖాస్తుల పై సమీక్షిస్తూ త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించిన వినతులకు ఎందుకు తిరస్కరించారో ఖచ్చితమైన కారణాలను రాయాలని అన్నారు. ఇంజినీరింగ్ పనుల పై వ్వారంగా నివేదికలివ్వండి: స్పందన అనంతరం ఇంజినీరింగ్ పనుల పై ఈఈ వారీగా కమిషనర్ సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ రహదారుల పనుల సమీక్షలో ఏ ఏ పని ఎంత శాతం పూర్తయ్యాయని, ఎప్పటికీ పూర్తవుతాయని ఆరా తీశారు. పని వారీగా ప్రగతిపై నివేదికలివ్వలని కోరారు. ప్రతి పని పై ఇంజినీర్లకు పూర్తి అవగాహన ఉండాలని, ప్రత్యక్షంగా క్షేత్రం లో ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ప్రగతి నివేదికలను ప్రోగ్రాం మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా గ్రాఫికల్ గా ప్రెసెంటేషన్ ఉండాలని, అందుకు అవసరమైతే శిక్షణకు ఏర్పాటు చేయాలని సెక్రెటరీ కు సూచించారు. ఈ గ్రీవెన్స్ నందు ఎస్.ఈ రామ్మోహన్ రావు , ఈఈ లు బలరామ రాజు, భవాని శంకర్, మురళీకృష్ణ, ఉమా శంకర్, బాచి నాయుడు , సోమశేఖర్ , డి. డి దొర, ప్లానింగ్ అధికారులు సుశీల, సాయిబాబా తదితరులు హాజరైనారు.


భారత్ సర్కార్
Government of India

# తప్పుదోవ పట్టకండి

## పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించిన తప్పుడు సమాచారం ఆధారంగా

పౌరసత్వ సవరణ చట్టానికి సంబంధించి అనేక అపోహలూ, తప్పుడు సమాచారం వ్యాప్తిలో ఉంది. వీటిలో ఎటువంటి నిజమూ లేదు. ఈ చట్టానికి సంబంధించిన వాస్తవాలు. ఇవిగో

CAA
CITIZENSHIP AMENDMENT ACT

| అపోహలు | వాస్తవాలు |
| --- | --- |
| భారతీయ ముస్లీంల నుండి వారి పౌరసత్వం తీసుకోవడం సిఏఏ లక్ష్యం | సిఏఏ వల్ల భారత పౌరసత్వం కలిగిన ఏ మతానికి చెందిన ఏ ఒక్క పౌరునికీ నష్టం వాటిల్లదు. 2014 దాకా భారతదేశం వెలుపల స్థిరపడినటువంటి, పీడనకు గురైన అల్పసంఖ్యాక వర్గాలకు పౌరసత్వ ఇవ్వడానికి ఉద్దేశించినదే ఈ చట్టం: అంతే తప్ప ఏ ఒక్కరి పౌరసత్వాన్నీ లాగివేసుకోవడానికి కాదు. |
| సిఏఏ భారతదేశ ముస్లింలకు వ్యతిరేకమైనది | తప్పు. సిఏఏ పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్తాన్ - మూడు దేశాలలోని మైనారిటీలకు మాత్రమే వర్తిస్తుంది. ఈ చట్టం ముస్లింలతో సహా, ఏ మతానికి చెందిన భారతీయునికీ సంబంధించినది కాదు, అందువల్ల ఇది భారతదేశ ముస్లింలకు వ్యతిరేకంగా ఉందన్న ప్రశ్నకు తావులేదు. |
| పౌరసత్వానికి చెందిన పత్రాలను ఇప్పటికప్పుడే తీసుకోవలసి ఉంటుంది. పత్రాలు లేని వారిని దేశం నుండి గెంటివేస్తారు. | తప్పు. దేశవ్యాప్తంగా పౌరుల జాతీయ రిజిస్టర్ (ఎన్ఆర్‌సి) అనేదానిని ప్రకటించలేదు. ఈ ప్రకటన గనుక వెలువడడం అంటూ జరిగితే, ఏ భారతీయ పౌరునికీ ఎటువంటి వేధింపు ఎదురవని విధంగా మార్గదర్శకాలు రూపొందించబడతాయి. |

ఏ మతానికి, ప్రాంతానికి చెందిన ఏ ఒక్క భారతీయునికి పౌరసత్వ సవరణ చట్టం వలన ఎటువంటి నష్టం వాటిల్లదు.

davp 22202/13/0034/1920